# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

గురువారం | 19 మార్చి, 2026 | పేజీలు : 08


# మహిళలు ఆర్థికాభివృద్ధిని సాధించాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

### డిఆర్డిఏ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



**ప్రజాపక్షం/హసన్‌పర్తి :** మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడం ద్వారా కుటుంబంతోపాటు గ్రామాభివృద్ధి సాధించడం జరుగుతుందని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా హసన్ పర్తి సంస్కృతి విహార్‌లో కాకతీయ మహిళా సమైక్య, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ మహిళలు గత 20 సంవత్సరాలలో కంటే ఆర్థిక ప్రగతిని సాధిస్తున్నారని అన్నారు. కాకతీయ మహిళా సమాఖ్య ద్వారా ఒక లక్ష 16 వేల 576 సభ్యులు ఉండటం, బ్యాంకు లింకేజీ రుణాలు 460 కోట్ల రూపాయలు పొందడం హర్శణీయమని పేర్కొన్నారు. గ్రామ సమైక్య సంఘాల ద్వారా జిల్లాలోని 12 మండలాల్లో 12 బస్సులను కొనుగోలుకు చర్యలు చేపట్టడం జరిగిందని అన్నారు. సంస్కృతి విహార్ లో నూతనంగా నిర్మిస్తున్న కాకతీయ మహిళా జిల్లా సమాఖ్య భవన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ అధికారులతో కలిసి పరిశీలించారు. డీఆర్డీవో మేన శ్రీను, తహసిల్దార్ కిరణ్ కుమార్, కాకతీయ జిల్లా మహిళా సమైక్య అధ్యక్షులు సుమలత, కార్యదర్శి సుజాత, గ్రామ సమాఖ్య సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# మైనారిటీలను అణగదొక్కిన కెసిఆర్

### కేసీఆర్ కామారెడ్డి బదులుగా రాజాసింగ్ పై పోటీ చేయాల్సింది
### 4 శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత కాంగ్రెస్ కే దక్కుతుంది
### రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ

**ప్రజా-పక్షం/గజ్వేల్ :** రాష్ట్రంలో మైనార్టీలను మాజీ సీఎం కెసిఆర్ అనగదొక్కగా, ఆయన కామారెడ్డికి బదులుగా రాజాసింగ్‌పై పోటీ చేస్తే బాగుండేదని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, మాజీ మంత్రి మహమ్మద్ షబ్బీర్ అలీ ఎద్దేవా చేశారు. బుధవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్‌లో మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి, మజీద్ కమిటీ చైర్మన్ సయ్యద్ మతిన్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మైనార్టీలకు ఒరిగిందేమీ లేదని, నాలుగు శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత దింవగత వైయస్సార్, కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని తెలిపారు. అయితే ఆ రిజర్వేషన్ ఫలాలు మైనార్టీలకు చేరగా, సీఎం రేవంత్ రెడ్డి కృషి ఫలితంగా ప్రస్తుతం పరోక్షంగా 9 శాతం తరువాయి 2లో






# శిథిలాల్లో ప్రభుత్వ సంపద..
# కోట్ల రూపాయల భవనాల దుస్థితి

ప్రజాపక్షం/నెక్కొండ

వరంగల్ జిల్లాలోని నెక్కొండ మండలంలో కోట్ల రూపాయల ప్రజాధనంతో నిర్మించిన ప్రభుత్వ భవనాలు నేడు శిథిలావస్థకు చేరుకోవడం ఆందోళన కలిగిస్తోంది. ఎస్సి, బిసి విద్యార్థుల కోసం ప్రత్యేకంగా నిర్మించిన వసతి గృహాలు, భవనాలు విద్యార్థులు లేక నేడు ఉపయోగం లేకుండా వదిలేయడంతో క్రమంగా పాడైపోతున్నాయి. ఒకప్పుడు విద్యార్థుల భవిష్యత్తు కోసం ఆశాకిరణాలుగా నిలిచిన ఈ భవనాలు, నేడు తలుపులు తెరచి, కిటికీలు విరిగి, గోడలు చెదిరిపోతూ, పెచ్చులూ ఊడుతూ నిర్లక్ష్యానికి నిదర్శనంగా మారాయి. కోట్ల రూపాయలతో నిర్మించిన ఈ ఆస్తులు ఇలా వృథా అవుతుండగా, మరోవైపు అనేక ప్రభుత్వ కార్యాలయాలు కిరాయి ఇళ్లలో నడుస్తుండడం గమనార్హం.


**ప్రశ్నిస్తున్న స్థానికులు..** ఉన్న భవనాలను వాడుకోకుండా, కొత్తగా కిరాయిలకు డబ్బులు ఖర్చు చేయడం ఏ విధమైన పరిపాలన? ప్రజల సొమ్ముతో నిర్మించిన ఈ భవనాలను కనీసం మరమ్మత్తులు చేసి, ప్రభుత్వ కార్యాలయాలుగా లేదా విద్యాసంస్థలుగా వినియోగించవచ్చని పలువురు సూచిస్తున్నారు. ఇలా వదిలేస్తే మరికొన్ని సంవత్సరాల్లో పూర్తిగా కూలిపోయే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ పరిస్థితిపై అధికారులు ఇప్పటికైనా స్పందించి, ఉపయోగంలో లేని భవనాలపై సమగ్ర సర్వే చేసి తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడడం అధికారుల బాధ్యతా కాదా? అన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ప్రజాధనం వృథా కాకుండా ఈ భవనాలను ప్రజలకు ఉపయోగపడే విధంగా మార్చే దిశగా ప్రభుత్వం ముందడుగు వేస్తుందా? లేక నిర్లక్ష్యపు చరిత్రలో మరొక అధ్యాయంగా మిగిలిపోతుందా? అన్నది ఇప్పుడు కీలకంగా మారింది.

# సింగరేణి కార్మికుల సమస్యలపై అసెంబ్లీలో గళమెత్తిన ఎమ్మెల్యే గండ్ర



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** అసెంబ్లీ సమావేశాల్లో సింగరేణి కార్మిక సమస్యలపై భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తన గలాన్ని వినిపించారు. బుధవారం శాసనసభలో గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ, పలు ముఖ్య అంశాలను ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చారు. సింగరేణి సంస్థలో పని చేస్తూ అనారోగ్యంతో బాధపడుతున్న ఉద్యోగులను మెడికల్ అన్‌ఫిట్‌గా ప్రకటించి, వారి వారసులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. అలాగే భూపాలపల్లి డివిజన్‌లో కరోనా సమయంలో పనికి హాజరు కాలేదనే కారణంతో డిస్మిస్ అయిన ఉద్యోగులను తిరిగి విధుల్లోకి తరువాయి 2లో..

మంత్రి జూపల్లికి ఎమ్మెల్యే పల్లా వినతి






# చరిత్రాత్మక బైరాన్‌పల్లి చరిత్రను భవిష్యత్ తరాలకు అందించాలి

## నవోదయకు సిద్ధార్థ విద్యాలయం విద్యార్థి ఎంపిక

**ప్రజాపక్షం/పాలకుర్తి:** పాలకుర్తి మండల కేంద్రంలోని సిద్దార్థ విద్యాలయంలో 5వ తరగతి చదువుతున్న విద్యార్థి వల్లపు సాత్విక్ జవహర్ నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరిచి సీటు సాధించడం జరిగింది. విద్యార్థి సీటు సాధించినందుకు ప్రిన్సిపల్ జక్కుల రవీందర్ హర్షం వ్యక్తం చేస్తూ సాత్విక్‌ను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం కరెస్పాండెంట్ ఊర్మిళ, దామోదర్, శంతన్, సౌమ్య, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు సాత్విక్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## సబ్సిడీపై డ్రోన్ల పంపిణీ

**ప్రజాపక్షం/బచ్చన్నపేట :** మహిళా రైతులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం వినూత్న పథకాన్ని ప్రవేశపెట్టింది. మండల సమాఖ్య ద్వారా ఆసక్తి గల మహిళా రైతులకు సబ్సిడీపై డ్రోన్ పరికరాలను అందించనున్నట్లు ఏపీఎం మాదారపు రవి ఒక ప్రకటనలో తెలిపారు. ఆధునిక సాగు పద్ధతులను ప్రోత్సహించడంతోపాటు మహిళలకు స్వయం ఉపాధి కల్పించడమే ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశ్యమన్నారు. మహిళా సంఘాలలో సభ్యులై ఉండి, కనీసం 10వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలన్నారు. మొత్తం ధర రూ.9,76,500 ఉందని ప్రభుత్వ సబ్సిడీ రూ.4లక్షలు, లబ్దిదారుని వాటా రూ.3లక్షలు, సమాఖ్య రుణం రూ.2.76లక్షలుగా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆసక్తి గల మహిళలు వెంటనే తమ గ్రామాలలోని గ్రామ సమాఖ్య (వీఓ) కార్యాలయాలలో దరఖాస్తు చేసుకోవాలని ఏపీఎం తెలిపారు.

## ముస్లింలకు తోఫా పంపిణీ



**ప్రజాపక్షం/భీమదేవరపల్లి :** భీమదేవరపల్లి మండలంలోని వివిధ గ్రామాలలో రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రభుత్వం ప్రతిష్టాపకంగా చేపట్టిన ఈద్ కా తోఫా అన్ని గ్రామాల ముస్లిం సోదర సోదరీమణులకు వారి కుటుంబాలకు ఒక చీర ఒక పైజామ వాటితో పాటు పిల్లలకు డ్రెస్ మెటీరియల్ రాష్ట్ర ప్రభుత్వము తరఫున మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఐలయ్య మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు ప్రకాష్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కుల అనిల్ యూత్ వైస్ ప్రెసిడెంట్ చిటుకూరి అనిల్ యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ పోగుల శ్రీకాంత్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోపి ఆధ్వర్యంలో ముస్లిం సోదరసోదరిమనులకు తోఫా పంపిణీ చేయడం జరిగింది.

# అకాల వర్షంతో అన్నదాతల ఆర్తనాదాలు



**ప్రజాపక్షం/వేలేరు :** అకాల వర్షం ఈదురు గాలులతో వేలేరు మండలంలోని రైతన్నలు తీవ్రంగా నష్టపోయారు వేలేరు మండలంలోని పలుగ్రామాలలో మంగళవారం, బుధవారం అకస్మాత్తుగా సంభవించిన ఈదురు గాలులు, అకాల వర్షంతో మామిడి తోటలు, మక్కజొన్న, వరి, పజ్జొన్న తదితర పంటలు కోతకు వచ్చే సమయానికి నేలకొరిగి పోయి ధాన్యం చేతికందకుండా నేలమట్టమై పోవడమే కాకుండా చేతికందిన ధాన్యం తడిసి ముద్దై పోయిందని రైతులు కన్నీరు మున్నీరువుతున్నారు.

**రైతు మోహన్ రెడ్డి ఆవేదన**

ఆరుగాలం కష్టపడి నిద్రాగారం లేకుండా రాత్రనకా పగలనకా కష్టపడి వేల రూపాయల పెట్టుబడులు పెట్టి చేతికందే సమయానికి రైతన్నలపై ప్రకృతి కన్నెర్రచేయడంతో దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నాడు. చేతికాడికి వచ్చిన ముద్ద నోటి కాడికి రాకపోవడంతో పెట్టిన పెట్టుబడి వస్తదో రాదోననే దిగాలుతో రైతన్నల బతుకులు ఆగమాగమౌతున్నాయని వేలేరు మండలకేంద్రానికి చెందిన దండ మోహన్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**దెబ్బతిన పంటలకు నష్టపరిహారం చెల్లించాలి**
**బిజెపి మండలఅధ్యక్షుడు కర్రాట్రేవుల రాజుయాదవ్**

అహర్నిషలు కష్టపడి వేలాది రూపాయల పెట్టుబడులు చేతికి అందే సమయానికి ఈదురు గాలులు, అకాల వర్షంతో ప్రకృతి కన్నెర్ర చేయడంతో వేలాది ఎకరాల పంటలు దెబ్బతిన్నాయని ప్రకృతి తాండవానికి నష్టపోయిన పంటలను సర్వే చేసి పంట నష్టపోయిన రైతులకు తగిన నష్టపరిహారం చెల్లించాలని వేలేరు మండల బిజెపి మండలఅధ్యక్షుడు కాట్రేవుల రాజుయాదవ్ రాష్ట్రప్రభుత్వాన్ని కోరారు.

# రెండవ డిహెచ్‌పిఎస్ మహాసభను జయప్రదం

### దళిత హక్కుల పోరాట సమితి హన్మకొండ జిల్లా అధ్యక్షులు నిమ్మల మనోహర్




**ప్రజాపక్షం/కమలాపూర్ :** దళిత హక్కుల పోరాట సమితి హన్మకొండ జిల్లా పార్టీ కార్యాలయం బాలసముద్రంలో జరుగునని, ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా మాజీ ఎమ్మెల్యే, పోతరాజు దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్, సిపిఐ హన్మకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి పాల్గొననున్నట్లు దళిత హక్కుల పోరాట సమితి హన్మకొండ జిల్లా అధ్యక్షులు నిమ్మల మనోహర్ తెలిపారు. కమలాపూర్ మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మనోహర్ మాట్లాడుతూ... స్వాతంత్ర్యం వచ్చి దాదాపు 76 సంవత్సరాలు గడిచినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దళితులకు వరగబెట్టింది ఏమి లేదని ఆయన మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ మండల సిపిఐ కార్యదర్శి నకిర్త ఓదెలు, ఏఐటియూసి జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కు రాజు గౌడ్, బికెఎంయు జిల్లా ఉపాధ్యక్షుడు గోలే మహేందర్, రైతు సంఘం మండల అధ్యక్షుడు ఇసంపల్లి శంకర్, సిపిఐ నాయకులు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ముందస్తు ఉగాది వేడుకలు



**ప్రజాపక్షం/తొర్రూరు :** డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి.రాములు అధ్యక్షతన ఉగాది, రంజాన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ తెలుగు సాంప్రదాయ ప్రకారం ఉగాది పండుగ ప్రాశస్త్యాన్ని విద్యార్థులకు వివరించారు. రంజాన్ అనేది ఉపవాస దినముల తరువాత జరుపుకునే పర్వదినమన్నారు. ఆకాశంలో చంద్రుని ఆధారం చేసుకొని ఈ రంజాన్ పండుగను ప్రపంచమంతా జరుపుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం డాక్టర్ శాంతకుమార్, రవీందర్‌రెడ్డి, డాక్టర్ సుజాత, డాక్టర్ పార్వతి, రజిత, రాధిక, కిరణ్మయి, డాక్టర్ వాల్యానాయక్, విజయ్, వెంకన్న, రాజేందర్, దుర్గ భవాని, హిమబిందు, షహనాజ్‌బేగం, నగేశ్‌బాబు, రాజేశ్, సోమేశ్వర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## పంచాయతీ రికార్డులు తనిఖీ చేసిన డిఎల్‌పిఓ

**ప్రజాపక్షం/కేసముద్రం:** కేసముద్రం మండలంలోని ఉప్పరపల్లి గ్రామ పంచాయతీలో సర్పంచ్, ఉప సర్పంచ్, పంచాయతి కార్యదర్శిలు కలిసి చేసిన నిధుల దుర్వినియోగంపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో బుధవారం డివిజినల్ పంచాయతి అధికారి స్వరూప, ఎంపిఓ హరీష్‌తో కలిసి ఉప్పరపల్లి గ్రామ పంచాయతిలో రికార్డులు పరిశీలిస్తూ, వార్డు సభ్యులు, గ్రామస్తుల అభిప్రాయాలను సేకరించారు. రికార్డులతో పాటు గ్రామంలో జరిగిన అభివృద్ధి పనులను సైతం పరిశీలించి తుది నివేదికను పైఅధికారులకు పంపించనున్నట్లు డిఎల్‌పిఓ తెలిపారు.



## నూతన సంవత్సరం ప్రపంచ శాంతికి నాంది కావాలి

### సంకెపల్లి శ్రీనివాస రెడ్డి



**ప్రజాపక్షం/మహబూబాబాద్ :** నూతన సంవత్సర ము ప్రపంచ శాంతికి నాంది కావాలి అని శుభోదయం సాహిత్య, సాంస్కృతిక మరియు సామాజిక సేవా సంస్థ అధ్యక్షులు సంకెపల్లి శ్రీనివాస రెడ్డి కోరారు. స్థానిక బ్యాంక్ కాలనీలోని సంస్థ ప్రధాన కార్యాలయంలో శ్రీ పరాభవ నామ సంవత్సరము సందర్భంగా ఉగాది కవి సమ్మేళనము సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించి మాట్లాడుతూ కుల, మత, ప్రాంతీయ, జాతి విద్వేషాలు లేకుండా ప్రపంచ ప్రజలు ఐకమైత్యంతో కలిసి జీవించాలి అని కోరారు. పాలకుల నియంతృత్వ, పాశవిక పోకడలకు వ్యతిరేకంగా పోరాడాలి అని కోరారు. ప్రపంచ శాంతి అందరి లక్ష్యం కావాలి అని కోరారు కవితా గానం చేసిన కవులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంకెపల్లి కీర్తనా రెడ్డి, శ్రావిక, బొడ్ల వెంకటయ్య అమర్నాథ్, అజీ జ్ ఖాన్, మాధవరపు నాగేశ్వర్ రావు, నరేష్, రవీందర్, బొడ్డుపల్లి పాపయ్య, రేణికుంట్ల లక్ష్మి కాంతారావు, బాణాల వీరయ్య, శంకర చారి, బొల్లోజు భరత్, శ్రీపాద సంతోష్ పాల్గొన్నారు.



జేఈఈ మెయిన్స్‌లో సత్తా చాటిన వికాస్ విద్యార్థి

**ప్రజాపక్షం/తొర్రూరు :** జేఈఈ మెయిన్స్‌లో పట్టణ కేంద్రంలోని వికాస్ హైస్కూల్ విద్యార్థి సత్తాచాటాడు. 2022 2023 పదవ తరగతి బ్యాచ్‌కు చెందిన ఎన్.దినేశ్ 2026 జేఈఈ మెయిన్స్ పరీక్షలో 99.86 శాతం మార్కులు సాధించి విజయం ఢంకా మోగించాడు. బుధవారం డివిజన్ కేంద్రంలోని వికాస్ హైస్కూల్ విద్యార్థి దినేశ్, ఆయన తల్లిదండ్రులను పాఠశాల కరస్పాండెంట్ తాళ్లపల్లి రమేశ్ సత్కరించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ రమేశ్ మాట్లాడుతూ తమ పాఠశాలలో చదివిన దినేశ్ మొదటి ప్రయత్నంలోనే జేఈఈ మెయిన్స్‌లో సత్తా చాటి పాఠశాల, తల్లిదండ్రుల పేరును నిలిపాడని అన్నారు. జేఈఈ, ఐఐటీ, నీట్ ఫౌండేషన్‌లో పాఠశాల ప్రత్యేకమైన శిక్షణ ఇస్తుందని, దీని ద్వారా విద్యార్థులు ఆయా పోటీ పరీక్షలో రాణిస్తున్నారని చెప్పారు. విద్యార్థుల భవిష్యత్తును ఉత్తమంగా తీర్చిదిద్దడమే వికాస్ పాఠశాల లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ లక్ష్మి నారాయణ ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రెసిడెంట్ రేవూరి వెంకన్న, పాఠశాల డైరెక్టర్లు కేవీరెడ్డి, ప్రిన్సిపల్ వేణు మాధవ్, నాగరాజు, వైస్ ప్రిన్సిపల్ రాజు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## శ్రీ గట్టు మల్లికార్జునస్వామి దేవాలయానికి పోటెత్తిన భక్తులు

**ప్రజాపక్షం/వేలేరు :** వేలేరు మండలంలోని మల్లికుదుర్ల గ్రామశివారులో ప్రకృతి ఒడిలో సహజసిద్ధంగా గుట్టపై విలసిల్లిన శ్రీగట్టు మల్లికార్జుస్వామి ఆలయానికి భక్తులు బుధవారం భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. గుట్టపైనున్న ధర్మగుండంలో స్నానాలు ఆచరించి కోరినకోర్కెలు తీర్చేకొంగు బంగారమై విలసిల్లుతున్న శ్రీగట్టుమల్లికార్జునస్వామిని దర్శనం చేసుకొని మొక్కులు సమర్పించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు, ఒగ్గు పూజారులు, భక్తులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎల్‌ఒసి రూ.2,50,000 అందజేత

**ప్రజాపక్షం/భీమదేవరపల్లి :** భీమదేవరపల్లి మండలంలోని గట్లనర్సింగాపూర్ గ్రామానికి చెందిన సంగ రాజయ్య తండ్రి మల్లయ్య గట్లనర్సింగాపూర్ ఇటీవల కొన్ని అనివార్య కారణాల వలన పురుగుల మందు తీసుకోవడం వల్ల వారి ఆరోగ్య పరిస్థితి విషమించి నిమ్స్ దవాఖాన హైదరాబాద్‌లో చేరడం జరిగింది. వారి కుటుంబ ఆర్థిక ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్న రాష్ట్ర బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సీఎం రిలీఫ్ ఫండ్ నుండి 2,50,000 (రెండు లక్షల యాభై వేల రూపాయలు) ఎల్‌ఓసి ఇచ్చి వారి కుటుంబానికి ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్‌కి గట్ల నర్సింగపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ తరుపున వారి కుటుంబ సభ్యుల తరుపున ధన్యవాదములు తెలిపారు.

## శాస్త్రవేత్తల క్షేత్ర సందర్శన



**ప్రజాపక్షం/ భీమదేవరపల్లి :** వీర్లగడ్డ తండా గ్రామంలోని వరి పొలాలని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా కేంద్రం నుండి విచ్చేసిన శాస్త్రవేత్తలు డాక్టర్ గోన్యా నాయక్, డాక్టర్ పద్మజ హనుమకొండ డివిజన్ ఏ.డి.ఏ ఆది రెడ్డి, భీమదేవరపల్లి మండల వ్యవసాయ అధికారి పద్మ సందర్శించడం జరిగినది. శాస్త్ర వేత్తలు వరి పొలాలలో కంకినల్లిని గమనించడం జరిగినది. దాని నివారణకు గాను ఫెన్‌పైరాక్సిమేట్ 5 శాతం ఈసి (1 ఏంఎల్/ 1 లీటర్ నీళ్లు) లేదా స్పైరోమెసిఫెన్ 22.9 శాతం ఎస్సీ (1.5 ఎమ్మెల్ / 1 లీటర్ నీళ్లు) లేదా ప్రొపార్జైట్ 57 శాతం ఈసీ వర్షాలు తగ్గిన తరువాత పిచికారి చేసుకోమని చెప్పడం జరిగినది, మరల పది రోజులలో వచ్చి వరి పొలాలని పరిశీలిస్తామని రైతులకు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో ములుకనూరు సంఘ వ్యవసాయ అధికారులు అచ్యూత రెడ్డి, స్వామి రావు, ప్రాశాంత్, వీర్లగడ్డ తండా గ్రామ సర్పంచ్ గుగ్లోతు పూర్ణ రైతులు పాల్గొన్నారు.

## ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్

ప్రజాపక్షం/భూపాలపల్లి: జిల్లా ప్రజలందరికీ ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ బుధవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఒక ప్రకటన విడుదల చేశారు. తెలుగు సంవత్సరాది అయిన ఉగాది పండుగ ప్రతి కుటుంబానికి ఆనందం, ఆరోగ్యం, ఐశ్వర్యం తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఉగాది పండుగ కొత్త ఆశలు, కొత్త లక్ష్యాలకు శ్రీకారం చుట్టే శుభదినమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ సంతోషంగా, సురక్షితంగా పండుగను జరుపుకోవాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకొని పండుగ వేడుకలను నిర్వహించాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని ప్రజలకు సూచించారు. శుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ, పరిశుభ్రమైన వాతావరణంలో ఉగాది వేడుకలు జరుపుకోవాలని తెలిపారు. ఈ ఉ గాది ప్రతి ఒక్కరికి సుఖసంతోషాలను తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు.

## ధరలు పెరిగినా అన్నప్రసాద వితరణ ఆపలేదు

ప్రజాపక్షం/హనుమకొండ టౌన్: శ్రీ భద్రకాళీ వీరభద్ర సేవా సమితి ఆధ్వర్యంలో ప్రతి నెల అమావాస్య నాడు చేపట్టే అన్న ప్రసాద వితరణ కార్యక్రమం బుధవారం హనుమకొండ బాలసముద్రంలో నిర్వహించారు. యుద్ధంకారణంగా ధరలు పెరిగి ఖర్చులు అధికం అయినప్పటికీ, ఎల్పీజీ ఇబ్బందులు ఉన్నా, క్రమం తప్పకుండా ప్రతినెలా అమావాస్యఅన్న ప్రసాద వితరణను కొనసాగించామని కార్యక్రమ రూపకర్త, మాజీ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పిన్నా శివకుమార్ తెలిపారు. అన్న ప్రసాద వితరణ చేయడం ఆత్మసంతృప్తిని కలిగిస్తోందని అన్నారు. 600 మందికి అన్న ప్రసాద వితరణ చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా వంగర గ్రామస్తులు స్వర్గీయ చోల్లేటి అనసూర్య జ్ఞాపకార్థం కుమారుడు శ్రీధర్ స్వీట్స్ వితరణ చేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్, ఉల్లేంగుల మహేష్, సత్యనారాయణరెడ్డి, నారాయణరెడ్డి, చోల్లేటి శ్రీధర్, గౌరిశెట్టి ధనుంజయ, కేశవ్‌కుమార్, రాధాకృష్ణ, రామ్మోహన్ పాల్గొన్నారు.

## వేసవిలో నిరంతర విద్యుత్



విద్యుత్ శాఖ డిఈ పురుషోత్తం

ప్రజాపక్షం/వాజేడు : వేసవికాలంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా చేసేందుకు సమ్మర్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా ప్రతి గ్రామంలో ఏర్పాటు చేస్తున్నామని బుధవారం విద్యుత్ శాఖ డీఈ పురుషోత్తం అన్నారు. మండల కేంద్రంలోని రామాలయం వీధిలో 63 కెవిఏ త్రీఫేస్ ట్రాన్స్‌ఫార్మర్ ను ఏర్పాటు చేశారు. నాగారం గ్రామపంచాయతీలో విద్యుత్ సమస్యలను నాగారం సర్పంచ్ స్వరూప, ఉప సర్పంచ్ మండపాటి సుబ్బారాజు డీఈ దృష్టికి తీసుకెళ్లారు. అలాగే పీఎం డీఏజెజియూఏ స్కీం ద్వారా మీటర్లు లేని గిరిజనులు ఉచితంగా మీటర్లు పొందగలరని డీఈ తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం విద్యాశాఖ ఏడీఈ బి ఉమా రావు, ఏఈ ఎండి హర్షద్ పాల్గొన్నారు.

## అరవింద పబ్లిక్ స్కూల్‌లో ఉగాది వేడుకలు



ప్రజాపక్షం/వరంగల్ టౌన్ : వరంగల్ నగరంలోని 42వ డివిజన్ రంగశాయిపేటలో గల అరవింద పబ్లిక్ స్కూల్ లో ప్రిన్సిపాల్ పంచకం రమాదేవి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు బుధవారం ముందస్తు తెలుగు నూతన సంవత్సర ఉగాది వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన పాఠశాల కరస్పాండెంట్ పంచకం నర్సయ్య విద్యార్థులకు ఉగాది పచ్చడిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పంచకం నర్సయ్య మాట్లాడుతూ మన తెలుగు సంస్కృతిలో అత్యంత ముఖ్యమైన పండుగలలో ఉగాది ఒకటి. చరిత్రకారుల ప్రకారం ఉగాది పండుగకు దాదాపు 2000 సంవత్సరాల చరిత్ర ఉందని, పూర్వం దక్షిణ భారతదేశాన్ని పాలించిన శాతవాహన రాజుల కాలంలో ఖగోళ శాస్త్రజ్ఞులు సూర్యుడు, చంద్రుడు, గ్రహాల కదలికలను గమనిస్తూ సంవత్సరాన్ని లెక్కించే విధానాన్ని అభివృద్ధి చేశారు. ఈ గణనల ఆధారంగా చైత్రమాసం మొదటి రోజునే కొత్త సంవత్సరంగా నిర్ణయించారు. అదే ఉగాది. ఈ ఉగాది సాధారణంగా వసంత ఋతువు ప్రారంభంలో వస్తుందని,ఈ సమయంలో ప్రకృతిలో కూడా కొత్త మార్పులు కనిపిస్తాయని, చెట్లకు కొత్త ఆకులు వస్తాయని, ప్రకృతి అంతా కొత్తగా కనిపిస్తుందని, అందుకే ఉగాది ప్రకృతిలో నూతన ప్రారంభానికి సంకేతం అన్నారు. ఉగాది మనకు ఒక గొప్ప సందేశాన్ని చెబుతుందని, మన జీవితంలో ఆనందం, కష్టం, ఆశ్చర్యం, బాధ ఎలా ఉంటాయో, ఉగాది రోజున చేసే ఉగాది పచ్చడిలో కూడా అన్ని రకాల రుచులు ఉంటాయని, ఇలా జీవితం కూడా అన్ని అనుభవాల కలయిక అని తెలియజేస్తుంది ఈ పండుగ అన్నారు. ఉగాది కేవలం ఒక పండుగ మాత్రమే కాదని,ఇది మన చరిత్ర, ఖగోళ శాస్త్రం, ప్రకృతి, సంస్కృతిని కలిపే ఒక గొప్ప సాంప్రదాయం అని తెలిపారు. అనంతరం విద్యార్థులకు ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాళ్లు కె అశ్విని, ఏ నర్మద, కె దివ్యశ్రీ, అఫ్రీన్, ఏ సుస్మిత, కె గౌతమి, ఎం రమ్య, జి లీనాశ్రీ, జి బాలప్రభ, పి ప్రవంతి, కె కస్తూరి, సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉద్యాన పంటల సాగుపై అవగాహన సదస్సు



ప్రజాపక్షం/భూపాలపల్లి : ఆయిల్ ఫామ్ పంట సాగుతో రైతులకు అధిక ఆదాయం లభిస్తుందని జిల్లా ఉద్యాన శాఖ అధికారి సునీల్ కుమార్ తెలిపారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం ఇసిపేట గ్రామంలో ఉద్యాన శాఖ జిల్లా అధికారి ఏ. సునీల్ కుమార్ ఆధ్వర్యంలో ఉద్యాన పంటల సాగుపై అవగాహన, శిక్షణ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులకు ఉద్యాన పంటల ప్రాముఖ్యత, తక్కువ నీటితో అధిక ఆదాయం పొందే విధానాలు, పంటల విభిన్నీకరణ అవసరం గురించి వివరించారు. ముఖ్యంగా ఆయిల్ పామ్, కూరగాయల పంటల సాగు విధానాలు, సరైన సమయంలో నాటే సమయం, సమతుల్య ఎరువుల వినియోగం, నీటి సమర్థ నిర్వహణపై సమగ్రంగా అవగాహన కల్పించారు. సందర్భంగా సునీల్ మాట్లాడుతూ ఆయిల్ పామ్ పంట సాగు ద్వారా రైతులకు లభించే ప్రయోజనాలు, స్థిరమైన మార్కెట్, అధిక దిగుబడి, దీర్ఘకాల ఆదాయం వస్తుందని తెలిపారు. ఉ ఈ సందర్భంగా మండల వ్యవసాయ శాఖ అధికారి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ యూరియా యాప్ వినియోగంపై రైతులు అవగాహన కలిగి ఉండాలని, అలాగే ప్రకృతి వ్యవసాయంలో చేపట్టాల్సిన విధానాలపై రైతులకు క్లుప్తంగా వివరించారు. కార్యక్రమం అనంతరం జైన్ ఇరిగేషన్ కంపెనీ ప్రతినిధి శ్యాంసుందర్ రైతులకు డ్రిప్ ఇరిగేషన్ వ్యవస్థ నిర్వహణలో పాటించాల్సిన పద్ధతులు, నిర్వహణ జాగ్రత్తలు మరియు సమర్థవంతమైన వినియోగంపై వివరంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇసిపేట మరియు చింతలపల్లి గ్రామాల సర్పంచులు, సంబంధిత శాఖ సిబ్బంది, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## అపరాధ రుసుము రద్దు చేయాలని వినతి

ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న హన్మకొండహంటర్ రోడ్ లోని ది వీవర్స్ వెల్ఫేర్ ట్రస్ట్ బోర్డ్ భవనానికి విద్యుత్ శాఖ అధికారులు అకారణంగా విధించిన అపరాధ రుసుమును రద్దు చేయాలని ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (ఎన్పీడీసీఎల్) చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి వరుణ్ రెడ్డికి వర్ధన్నపేట మాజీ శాసన సభ్యులు, వరంగల్ మాజీ మేయర్ తక్కెళ్లపల్లి రాజేశ్వర్‌రావు, వర్ధన్నపేట మాజీ శాసన సభ్యులు, ది వీవర్స్ వెల్ఫేర్ ట్రస్టు బోర్డు చైర్మన్ వన్నాల శ్రీరాములు, మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్, ది వీవర్స్ వెల్ఫేర్ ట్రస్ట్ బోర్డ్ ముఖ్య సలహాదారులు,సీనియర్ జర్నలిస్ట్ వేముల సదానందం నేతలు అందజేసిన విజ్ఞాపన పత్రంలో కోరారు. గత పది సంవత్సరాలుగా చేనేత కార్మికుల విద్యార్థుల ఉన్నత విద్యకు పేదరికం అడ్డు కాకూడదని ది వీవర్స్ వెల్ఫేర్ ట్రస్ట్ బోర్డ్ ఆధ్వర్యంలో బీసీ నేత విద్యార్థులకు ఉచిత భోజనం,వసతి గృహం నిర్వహిస్తున్నది.పూర్తిగా దాతల ఆర్థిక సహాయంతో కొనసాగుతున్న బీసీ నేత హస్టల్ కు చెందిన విద్యుత్ మీటర్ పై విద్యుత్ అధికారులు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా అకారణంగా రూ.73,745 అపరాధ రుసుము విధించారు కావున అకారణంగా విధించిన అపరాధ రుసుమును రద్దు చేయాలని ముగ్గురు మాజీ ఎమ్మెల్యేలు తక్కెళ్ళపెల్లి రాజేశ్వర్‌రావు, వన్నాల శ్రీరాములు, కొండేటి శ్రీధర్, ట్రస్ట్ బోర్డు ముఖ్య సలహాదారులు వేముల సదానందం నేత కోరారు. కాగా వారు చేసిన విజ్ఞాపన పట్ల ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి వరుణ్ రెడ్డి సానుకూలంగా స్పందించారు.

## ముస్లిం సోదరులకు బట్టలు అందజేసిన కాంగ్రెస్ నాయకులు

ప్రజాపక్షం/ఎల్కతుర్తి : హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని సూరారాం గ్రామంలో బుధవారం రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు కొత్త బట్టలు పంపిణీ చేసే కార్యక్రమం, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ మండల పార్టీ నాయకులు నిర్వహించారు. అదేవిధంగా సూరారం ముస్లిం సోదరులు, ఎల్కతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇంద్రా సేనా రెడ్డి, పిసిసి సభ్యులు బొమ్మనపెల్లి అశోక్ రెడ్డి, ఏఎంసీ అధ్యక్షులు సంతాజి లను శాలువాలతో సత్కరించారు. కాంగ్రెస్ పార్టీ శాఖ అధ్యక్షులు బచ్చు శ్రీధర్ రావు సమక్షంలో ముస్లిం సోదరులకు కొత్త బట్టలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మసీదు కమిటీ అధ్యక్షులు రియాజుద్దీన్, క్యాషియర్ దస్తగిరి, గ్రామ సర్పంచ్ బర్ల భాషబోయిన కొంరయ్య యాదవ్, వార్డ్ మెంబర్లు శిరిన్, జావిద్ పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మొలుగూరి భాస్కర్, అంబాల శ్రీకాంత్ బక్కి, కుర్రపెద్ది ప్రకాష్, రమేష్ బాబు, వెంకటేష్, బావుపేట సర్పంచ్ రవీందర్ గౌడ్,ఎల్కతుర్తి కెడిసి బ్యాంక్ డైరెక్టర్ మహేందర్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## అంతర్జాతీయ సదస్సుకు ఆర్ట్స్ కళాశాల అధ్యాపకులు




ప్రజాపక్షం/కెయు క్యాంపస్ : చెన్నైలోని జాయ్ వ్యవసాయ అగ్రిటెక్ విశ్వవిద్యాలయంలో మార్చి 26, 27 తేదీలలో నిర్వహించనున్న అంతర్జాతీయ అగ్రిటెక్ వ్యవసాయ సదస్సుకు కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలకు చెందిన ఇద్దరు అధ్యాపకులు ఆహ్వానం పొందారు. పత్రికా విలేఖరి( జర్నలిజం) విభాగానికి చెందిన సహాయ ఆచార్యులు డాక్టర్ రక్కిరెడ్డి ఆదిరెడ్డి, భౌతిక శాస్త్ర విభాగానికి చెందిన డాక్టర్ ఎల్.జితేందర్ సంయుక్తంగా సిద్ధం చేసిన "వ్యవసాయ ఆర్థిక శాస్త్రం – సుస్థిర అభివృద్ధి" అనే అంశంపై పరిశోధన పత్రాన్ని సదస్సులో ప్రవేశపెట్టేందుకు ఆమోదం లభించినట్లు కళాశాల ప్రధానాచార్యులు ప్రొఫెసర్ సుంకరి జ్యోతి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అంతర్జాతీయ సదస్సులో వ్యవసాయ రంగ అభివృద్ధి, ఆధునిక అగ్రిటెక్ విధానాలు, సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు వంటి అంశాలపై ప్రపంచంలోని పలు విశ్వవిద్యాలయాల శాస్త్రవేత్తలు, అధ్యాపకులు పాల్గొని తమ పరిశోధనలను సమర్పించనున్నారు. ఈ నేపథ్యంలో ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల అధ్యాపకులు పాల్గొనడం విశ్వవిద్యాలయానికి గౌరవకారణమని ప్రధానాచార్యులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆదిరెడ్డి, డాక్టర్ జితేందర్‌లను కళాశాల అధ్యాపక వర్గం, విద్యార్థులు, సిబ్బంది అభినందించారు.

## నవోదయకు ఎంపికవడం అభినందనీయం



ప్రజాపక్షం/మహాదేవపూర్ : గ్రీన్‌వుడ్ పాఠశాల విద్యార్థులు నవోదయకు ఎంపికవడం అభినందనీయమని గ్రీన్‌వుడ్ పాఠశాల కరస్పాండెంట్ చీర్ల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని గ్రీన్‌వుడ్ పాఠశాలలో నవోదయకు ఎంపికైన విద్యార్థులకు అభినందన సభ ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా విద్యార్థులు చిలుముల చైత్ర, చల్ల అభిక్, అజ్మీర మాన్వితను శుభాకాంక్షలు తెలిపి అభినందించారు అనంతరం విద్యార్థులను శాలువాతో సత్కరించి సన్మానించారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ చీర్ల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నవోదయ పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబర్చి 202627 సంవత్సరానికి గాను ఆరవ తరగతిలో ప్రవేశానికి సీట్లు సాధించడం అభినందనీయమని, క్రమశిక్షణతో కూడిన ప్రత్యేక శిక్షణ,విద్యార్థుల కఠోర శ్రమ వల్ల విజయం సాధ్యమైందని అన్నారు.గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉచితంగా నాణ్యమైన కార్పొరేట్ స్థాయి విద్యను అందించే నవోదయ సంస్థలకు గ్రీన్‌వుడ్ పాఠశాల నుండి ముగ్గురు విద్యార్థులు ఎంపిక కావడం పాఠశాలతో పాటు తల్లిదండ్రులకు గర్వకారణమని అన్నారు. గత 20 సంవత్సరాలుగా పాఠశాల నుండి ప్రతి సంవత్సరం ఎందరో విద్యార్థులు నవోదయ, సైనిక్ స్కూళ్లతో పాటు వివిధ పాఠశాలల్లో సీట్లు సాధిస్తున్నారని అన్నారు. విద్యార్థుల విజయంలో ప్రత్యేక కృషి చేస్తున్న పాఠశాల యాజమాన్యాన్ని ఈ సందర్భంగా మండల ప్రజలు అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ చీర్ల శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్ ఆకుతోట రాజ్ కుమార్, వైస్ ప్రిన్సిపల్ జన్ను రవి ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నవోదయకు ఎంపికైన ఆదర్శ విద్యార్థిని

ప్రజాపక్షం/మహాదేవపూర్ : మండలకేంద్రంలోని ఆదర్శ పాఠశాలకు చెందిన జాటోత్ సంజన రాథోడ్ ఉత్తమ ప్రతిభ కనబర్చి జవహర్ నవోదయ విద్యాలయానికి ఎంపికైనట్లు పాఠశాల చైర్మన్ జనగామ కురుణాకర్ రావు,కరస్పాండెంట్ కార్తీక్ రావు ప్రకటించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 20 సంవత్సరాలుగా ఆదర్శ విద్యార్థులు ప్రతి సంవత్సరం నవోదయకు సీట్లు సాధించడం పాఠశాలకే గర్వకారణమని అన్నారు. నవోదయకు సీటు సాధించిన సంజన రాథోడ్,శిక్షణ ఇచ్చిన బిపి రావు,సతీష్,రజితలతో పాటు కుటుంబ సభ్యులను ప్రత్యేకంగా అభినందించి సన్మానించారు.

## 20న లక్ష్మి నరసింహుని హుండీ లెక్కింపు

**ప్రజాపక్షం/మంగపేట :** ములుగు జిల్లా మంగపేట మండలం మల్లూరులో హేమ చలం కొండల్లో స్వయంబుగా వెలసిన శ్రీ లక్ష్మి నృసింహస్వామి చెంచులక్ష్మి ఆది లక్ష్మి అమ్మవార్ల ఆలయంలో శుక్రవారం మార్చి 20న స్వామివారికి హుండీల్లో భక్తులు వేసిన కానుకలను స్వామివారి కల్యాణ మండపం వద్ద లెక్కింపు ఉంటుం దని శ్రీ లక్ష్మి నరసింహుని ఆలయ ఈఓ రెవెల్లి మహేష్ ప్రకటనలో తెలిపారు.

## స్వయం పాలన దినోత్సవం



**ప్రజాపక్షం/నర్సింహులపేట:** మండలం లోని వంతడపల ప్రైమరీ స్కూల్లో బుధ వారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు.విద్యార్థులు ఒక్క రోజు టీచర్ల వేషధారణలో స్కూల్లో తమ విధులు నిర్వహించి తమ తోటి విద్యార్థు లకు పాఠాలు బోధించారు.స్కూల్ నిర్వహ ణలో తమదైన స్టైల్‌లో బాధ్యతలు సమర్థ వంతంగా నిర్వహించారు.కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎం క్రాంతి కుమార్,టీచర్లు నరసింహరావు,మహేందర్ రెడ్డి, అనిత, శ్రావణి పాల్గొన్నారు.

## ప్రజాబాటతోనే సమస్యల పరిష్కారం



**ప్రజాపక్షం/నర్సింహులపేట:** విద్యుత్ సమస్యల పరిష్కారానికే ప్రజాబాట కార్య క్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఏడిఈ శ్రీనివాస్ అన్నారు. బుధవారం కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంతో పాటు జగ్గు తండా, గోపతండా, కొత్త తండా, అమీర్య తండా, పెద్దనాగారం స్టేజీ, పడమటి గూడెం గ్రామాల్లో విద్యుత్ సమస్యల పరి ష్కారం కోసం ప్రజా బాట కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా అయా గ్రామాల్లో విద్యుత్ సమస్యలను ప్రజల వద్ద నుండి అడిగితెలుసుకున్నారు.నాణ్యా మైన విద్యుత్ పరికరాలు ,భద్రత చర్యలు, ప్రమాదలు జరుగకుండా తీసుకోవాల్సిన జగ్రత్తల గురించి వివరించారు.రైతులు 1912 టోల్‌ఫ్రీ నెంబర్ ద్వారా సమస్యలు తమ దృష్టికి తీసుకురావాలని సూచిం చారు. కార్యక్రమంలో ఏఈ పాండునా యక్, సర్పంచులు పెదమాముల యాకయ్య, భుక్య సోని, అజ్మీర సత్తెమ్మ, అజ్మీర రాజేందర్, ఉప సర్పంచ్ కాస యాకయ్య, పంచాయితీ కార్యదర్శి వెంకటే శ్వర్లు, జేఎల్ఎం సుధకర్, కారోబార్ బేత మల్ల రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

# పెండింగ్ పనులు పూర్తి చేయాలి

### తొర్రూరు, పెద్దవంగర మండలాల్లో పర్యటించిన అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో



**ప్రజాపక్షం/ తొర్రూరు :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టి నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను త్వరి తగతిన పూర్తి చేసి లబ్ధిదారులకు సకాలంలో అందజేయా లని కాంట్రాక్టర్లను, అధికారులను జిల్లా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టొప్పో అన్నారు. బుధ వారం తొర్రూరు, పెద్దవంగర మండలాల్లో అదనపు కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు. పట్టణ కేంద్రంలోని అమ్మా పురం రోడ్డు, గోపాలగిరి రోడ్డులోని డబుల్ బెడ్రూం ఇండ్ల నిర్మాణ స్థితిగతులను తనిఖీ చేశారు. ప్రభుత్వం నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకం, అర్హులైన ప్రతీ ఒక్కరికి సొంతింటి నిర్మాణం కోసం అమలు చేయడం జరుగుతుం దని అందులో భాగంగా జిల్లాలో ఇప్పటికీ నిర్మాణాలు పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేయాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్ పనులు, అంతర్గత అభివృద్ధి, విద్యుత్ కనెక్షన్‌లు, తాగునీటి సౌకర్యం, డ్రైనేజీలు, తది తర పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. పెద్దవంగర మండల కేంద్రంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహార పదార్థాలను రుచికరమైన ఆహారాన్ని కచ్చితంగా అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, మానసిక, ఆరోగ్య స్థితిగతులను గమనిస్తూ ఉండాల న్నారు. ఉత్తమ ఫలితాలు సాధించడం కోసం ప్రత్యేక తరగ తులు నిర్వహించాలన్నారు. ఎప్పటికప్పుడు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందికి సూచించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లావ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సానిటేషన్ చేయాలని, పెండింగ్ ఫైల్స్‌ను వెంటనే క్లీయర్ చేయాలని సిబ్బందికి సూచించారు. అదనపు కలెక్టర్ వెంట తొర్రూరు ఆర్డీఓ గణేశ్, తహసీల్దార్లు శ్రీనివాస్, వినోద్, ఎంపిడిఓ వేణుమా ధవ్, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారానికి ప్రాధాన్యత

### సిడిపిఒ రాధిక



**ప్రజాపక్షం/మహాదేవపూర్ :** అంగన్వాడీ కేంద్రాల్లో పౌష్టి కాహారం,ప్రీప్రైమరీ విద్య పటిష్టతకు చర్యలు చేపడుతున్నా మని సిడిపిఓ రాధిక అన్నారు.బుధవారం ప్రగతి ప్రణాళి కలో భాగంగా మండలకేంద్రంలోని అంగన్వాడీ 5 లో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అందించిన ఏక రూప దుస్తులు ముఖ్య అతిథిగా పాల్గొన్న గ్రామ సర్పంచ్ హసీనా బానో అక్బర్ ఖాన్‌తో కలిసి పంపిణీ చేశారు. అనం తరం సర్పంచ్ హసీనా బానో మాట్లాడుతూ చిన్నారులకు యూనిఫాం ఇవ్వడం అభిందనీయమని అంగన్వాడీ కేంద్రాల్లో ఉన్న సమస్యలు పరిశ్కరించడానికి కృషి చేస్తా నని అన్నారు. అనంతరం సిడిపిఒ రాధిక మాట్లాడుతూ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ కేంద్రాల్లో ప్రగతి ప్రణాళిక షెడ్యూల్‌ను అమలు పరుస్తున్నామని అన్నారు.దీంతో పాటు పిల్లలకు మరో జత యూనిఫాం, బూట్లు, బ్యాగులు, బెల్టులు టైలను జూన్ నెలలో నిర్వహించే అమ్మ ఒడి,అంగ న్వాడీ బడిబాట కార్యక్రమంలో అందిస్తామని అన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా నాణ్యమైన పౌష్టికాహారం,ప్రీ ప్రైమరీ విద్య పటిష్టంగా అందించడానికి చర్యలు చేపడుతు న్నామని తద్వారా పిల్లలకు సమగ్రాభివృద్ధి జరుగుతుందని దీనిని అందరూ ఉపయోగించుకోవాలని కోరారు. అనం తరం సీమంతం, అన్నప్రాసన, అక్షరాభ్యాసం కార్యక్ర మాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూప ర్వైజర్, స్పందన, స్వప్న, వార్డు సభ్యులు మహ్మద్, బ్రహ్మ చారి, గర్భిణీలు, బాలింతలు, పిల్లలు తల్లులు పాల్గొన్నారు.

# సామాజిక సేవే లక్ష్యంగా ముందుకు సాగాలి




**ప్రజాపక్షం/ తొర్రూరు :** సామాజిక సేవే లక్ష్యంగా ప్రతీ ఒక్కరూ ముందుకు సాగాలని ఎంజేపీ బాలుర గురుకుల డిగ్రీ కళాశాల పాలకుర్తి, భూపాలపల్లి ప్రిన్సిపల్ డాక్టర్ హరిప్రసాద్, నాంచారిమడూరు సర్పంచ్ బంగారు రమేశ్ అన్నారు. కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో మండలంలోని నాంచారిమడూరు గ్రామంలో కొనసాగు తున్న ఏడు రోజుల ప్రత్యేక శిబిరం బుధవారంతో ముగి సింది. చివరి రోజు ప్లాస్టిక్ నిర్మూలనపై గ్రామంలో ప్లకార్డు లతో ర్యాలీ నిర్వహించారు. కళాశాల ఆవరణలో ఎన్ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ గిరిప్రసాద్ అధ్యక్షతన నిర్వ హించిన ముగింపు కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లా డుతూ విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించ డానికి జాతీయ సేవా పథకం ఎంతో దోహదపడుతుంద న్నారు. సమాజ మార్పు కోసం విద్యార్థులు కృషి చేయాల న్నారు. విద్యార్థి దశ నుంచే సేవాభావం అలవర్చుకోవాల న్నారు. ప్రత్యేక క్యాంపుల ద్వారా విద్యార్థులు అనేక అంశాలు నేర్చుకుంటారని తెలిపారు. అనంతరం విద్యార్థు లకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ రేవ్యానాయక్, అధ్యాపకులు, విద్యార్థులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# నిర్ణీత సమయంలో ధృవీకరణ పత్రాలు అందించాలి



**ప్రజాపక్షం/నర్సింహులపేట :** కుల,ఆదాయ మరియు నివాస ధృవీకరణ పత్రాల జారీ విషయంలో తీవ్ర జాప్యం జరుగుతుందని అర్హులైన వారందరికీ జాప్యం లేకుండా ధృవ పత్రాలు అందించాలని బిజెపి మండల అధ్యక్షుడు సురబోయిన సతీష్ అన్నారు. బుధవారం మండల కేంద్రం లోని తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు రమేష్ బాబుకు పలు సమస్యలపై వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అనేక ప్రభుత్వ పథకా లకు కుల,ఆదాయ మరియు నివాస ధృవీకరణ పత్రాలు ప్రామాణికం కావడంతో సరైన సమయంలో పత్రాలు అందక అర్హులు నష్టపోతున్నారన్నారు. ముఖ్యంగా గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ, మౌలిక సదుపాయాలు, వీధి దీపాల ఏర్పాటు వంటి ప్రాథమిక సదుపాయాలు సరైన విధంగా అందడంలేదని ఇలాంటి సమస్యలు వెంటనే పరిష్కారించాలని తెలిపారు.మండల రెవెన్యూ పరిధిలోని ప్రజా సమస్యలు సత్వరమే పరిష్కారించాలని కోరారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు నెలకుర్తి సత్యానార యణ రెడ్డి,బీజేవైఎం మండల ప్రెసిడెంట్ పొడుపుగంటి అంజనేయులు,ఎస్సీమోర్చ అధ్యక్షులు ఎర్ర నితీష్ కుమార్, పొన్నం ఉపేందర్ పాల్గొన్నారు.

## యువత సన్మార్గంలో నడవాలి

### పసర ఎస్ఐ తాజుద్దీన్

**ప్రజాపక్షం/గోవిందరావుపేట :** మండల కేంద్రంలోని పసర ఎస్ఐ ఆధ్వర్యంలో పోలీసులు యువతలో మార్పు కోసం వినూత్న కార్య క్రమాన్ని చేపట్టారు ఈ సందర్భంగా ఎస్ఐ తాజుద్దీన్ మాట్లాడుతూ యువత తమ జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి క్రమ శిక్షణే పునాది, కేవలం లక్ష్యాలను నిర్దేశించుకోవడం మాత్రమే కాకుండా వాటిని సాధించడంలో క్రమ శిక్షణ అంకిత భావం అత్యంత ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని అన్నారు. పట్టు దల ఉంటేనే అనుకున్న లక్ష్యాలను సకాలంలో చేరుకోవడం సాధ్య మవుతుందని, క్రమశిక్షణ వల్ల ఆత్మవిశ్వాసం పెరుగుతుంది ఇది బాహ్య శక్తుల కంటే బలమైన శక్తిగా నిలుస్తుందని, క్రీడల వంటి కార్యకలాపాలు యువతలో క్రమశిక్షణ పెంచి, వారిని ఉన్నత మార్గంలో నడిపిస్తాయని అన్నారు. గోవిందరావుపేట మండల యువకులకు ట్రిపుల్ రైడింగ్ ప్రమాదాలు, హెయిర్ కట్ పై అవగా హన కల్పించి స్వయంగా సెలూన్ షాప్‌కు తీసుకు వెళ్లి కటింగ్ చేయించారు. బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని ఎస్ఐ తాజుద్దీన్ తెలిపారు.

## వెంకటేశ్వర స్వామి ఆలయ హుండీల లెక్కింపు



**ప్రజాపక్షం/నర్సింహులపేట:** మండల కేంద్రంలోని ఇంద్రకీలాద్రి పర్వతంపై కొలువుదీరిన వెంకటేశ్వర స్వామి ఆలయ హుండీల లను బుధవారం పరిశీలకులు అనిల్‌కుమార్ సమక్షంలో లెక్కిం చారు. గత ఏడాది నవంబర్ 4నుంచి ఈనెల 18వరకు ఆలయంలో ఉన్న ఐదు హుండీలను లెక్కించగా 1,72,112 రూపాయల ఆదాయం వచ్చినట్లు తెలిపారు.ఈ లెక్కింపులో భాగంగా ఆలయ చైర్మన్ వేముల విజయపాల్ రెడ్డి,ఈవో వెంకట్రావు,అర్చకులు నందనచార్యులు,రామాచార్యులు,జూనియర్ అసిస్టెంట్ మార్క శేఖర్,ధర్మకర్త జ్యోతి,రాములు,శ్రీ లక్ష్మి వెంకటేశ్వర సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

**ప్రజాపక్షం/నర్సింహులపేట:** మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందని ఎస్ఐ మాలోతు సురేష్, డిప్యూటీ తహసీల్దారు సుధాకర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మసీదులో రాష్ట్ర ప్రభుత్వం అందించిన ఇఫ్తార్ విందులో పాల్గొని సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లింలకు ఫలహారాలు తినిపించి ఉపవాసదీక్ష విడిపించారు. సర్వమత సారం ఒక్కటేనని మనుషులంతా సోదరభావంతో ఉండాలని తెలిపారు. కార్యక్ర మంలో ఆర్ఐ అఖిల్, స్థానిక సర్పంచ్ పెదమాముల యాకయ్య, ఉప సర్పంచ్ కాస యాకయ్య, మండల ముస్లిం మైనార్టీ అధ్యక్షులు మహబుబ్ ఖాన్, మౌలానాసాబ్,మసీదు కమిటీ అధ్యక్షుడు జహురు, ఉపాధ్యక్షుడు మున్వర్, మైనోద్దీన్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు జినుకల రమేష్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు దస్రునాయక్, చిర్ర సతీష్, మైపాషా, నయీంమ్ పాషా, అంజద్, మస్తాన్, పాల్గొన్నారు.

## హోటళ్లలో గృహ వినియోగ గ్యాస్ సిలిండర్లు వాడితే చర్యలు



**ప్రజాపక్షం/ తొర్రూరు :** హోటళ్లలో గృహ వినియోగా నికి ఉపయోగించే గ్యాస్ సిలిండర్లను వాడితే కఠిన చర్యలు తప్పవని తహశీల్దార్ శ్రీనివాస్ అన్నారు. బుధ వారం పట్టణ కేంద్రంలోని పలు హోటళ్లు, రెస్టారెంట్లను అధికారు లతో కలిసి తనిఖీ చేపట్టారు. తనిఖీల్లో భాగంగా హోటల్, రెస్టారెం ట్‌లలో డొమెస్టిక్ సిలిండర్‌లను వాడుతున్నందున వాటిని స్వాధీనం చేసుకున్నారు. ఈ తనిఖీలో ఆర్ఐ, ఎస్ఐ, సివిల్ సప్లయి అధికా రులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ ఎంమ్మెల్యే రాంరెడ్డి జయంతి వేడుకలు



**ప్రజాపక్షం/మహాదేవపూర్ :** మండలకేంద్రంలో బిజిపి మండల అధ్యక్షుడు రాంశెట్టి మనోజ్ ఆధ్వర్యంలో నాయకులు మాజీ ఎంమ్మెల్యే చందుపట్ల రాంరెడ్డి జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనచిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేసారు. అనంతరం మండల అధ్యక్షుడు రాంశెట్టి మనోజ్ మాట్లాడుతూ రాంరెడ్డి సర్పంచ్‌గా రాజకీయ ప్రస్థానం ప్రారంభించి మంథని శాసన సభ్యునిగా ఎదిగారని అన్నారు. నిరంతరం రైతులకోసం శ్రమిచారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు ఆన్కారి రాజేందర్,మండల ప్రధాన కార్యదర్శి శ్రావణ్ కుమార్, నాయకులు పాల్గొన్నారు.

## అప్రమత్తంగా ఉండాలి

**ప్రజాపక్షం/నెక్కొండ :** నెక్కొండ మండలంలో బుధవారం సాయత్రం లేదా రాత్రి సమయంలో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపిన నేపథ్యంలో అధికారులు అప్రమత్తమయ్యారు. ఈ మేరకు ఇన్‌చార్జి ఎంపిడిఓ దయాకర్ మండలంలోని అన్ని గ్రామాల సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, జిపిఏలకు వాయిస్ మెసేజ్ ద్వారా సూచనలు జారీ చేశారు. ప్రజలు, ముఖ్యంగా రైతులు అప్రమత్తంగా ఉండాలని, వారు పండించిన మొక్కజొన్న తదితర పంటలను వర్షాల నుండి రక్షించేలా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లో అవగాహన కల్పిస్తూ ప్రజలను హెచ్చరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

## జవహర్ నవోదయ ఫలితాలతో విద్యార్థుల ప్రతిభ


**ప్రజాపక్షం/నర్సంపేట :** జవహర్ నవోదయ విద్యాలయ ఫలితాలలో పట్టణంలోని భవిత నవోదయ కోచింగ్ సెంటర్ విద్యార్థులు వారి ప్రతిభను చాటారు. ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ శెర్ల సంతోష్, ప్రిన్సిపాల్ శెర్ల సంజనలు మాట్లాడుతూ ఈ సంవత్సరంలో నర్సంపేట బ్రాంచ్ నుండి మొత్తం 12 మంది విద్యార్థులు మెయిన్ లిస్ట్‌లో ఎంపిక కావడం, హన్మకొండ నుండి 1 విద్యార్థి ఎంపిక కావడం ప్రత్యేకంగా చెప్పుకోదగిన విషయమన్నారు. ఎంపికైన విద్యార్థులు కిన్నెర, జెస్పర్ జెస్సికా,రామ్ తేజ్, రితిష్, తేజశ్రీ, కొర్ర లాస్య, బనోత్ అన్విత్ నాయక్, పెనక సంకీర్తన, గుంటుక అభిజ్ఞ, సాత్విక్, యోషానంద్, హస్మిత, సోలం శ్రీనిశికలు ప్రతిభను చాటినట్లు వారు వివరించారు. గత 13 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం సుమారు 150 మంది విద్యార్థులు భవిత నవోదయ కోచింగ్ సెంటర్ ద్వారా జేఎన్‌వీలో ఎంపిక కావడం సంస్థకు గర్వకారణం. ఈ విజయానికి కృషి చేసిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయులకు వారు అభినందనలు తెలిపారు.

## అజర హాస్పిటల్స్‌కు ఎన్ఎబిహెచ్ 6వ ఎడిషన్ అక్రిడిటేషన్




**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** వరంగల్ – హన్మకొండ – కాజీపేట ట్రై సిటీలో ఏకైక నెంబర్ 1 ఆసుపత్రి అజర హాస్పిటల్స్ అత్యంత ప్రతిష్ఠాత్మక ఎన్ఏబీహెచ్ నుండి 6వ ఎడిషన్ అక్రిడిటేషన్ పొందినట్లు యాజమాన్యం తెలిపిం ది. ఈ అక్రిడిటేషన్ ఆసుపత్రి అందిస్తున్న అంతర్జాతీయ ప్రమాణాల వైద్య సేవలు, కట్టుదిట్టమైన రోగి భద్రత విధానాలు, నాణ్యమైన చికిత్సా పద్ధతులు, నిరంతర మెరుగుదల పట్ల ఉన్న నిబద్ధతకు గుర్తింపుగా నిలుస్తుందని తెలిపింది. భారతదేశంలో కేవలం సుమారు 5 శాతం ఆసుపత్రులు మాత్రమే ఎన్ఏబీహెచ్ 6వ ఎడిషన్ అక్రెడిటేషన్ను పొందాయని, ఎందుకంటే ఇది అత్యంత కఠినమైన, సమ గ్ర నాణ్యత ప్రమాణంగా పరిగణించబడుతుందని తెలిపారు. ఎన్ఏబీహెచ్ అక్రిడిటేషన్ పొందేందుకు ఆసుపత్రి పేషెంట్ సేఫ్టీ, ఇన్ఫెక్షన్ కంట్రోల్, మెడికేషన్ మేనేజ్‌మెంట్, నర్సింగ్ కేర్, ఎమర్జెన్సీ సేవలు, క్లినికల్ ప్రోటోకాల్స్ వంటి అనేక విభాగాల్లో కఠినమైన ప్రమాణాలను విజయవంతంగా అమలు చేసిందని, ప్రత్యేకంగా వరంగల్ – హన్మకొండ – కాజీపేట ట్రై సిటీలో ఎన్ఏబీహెచ్ 6వ ఎడిషన్ అక్రిడిటేషన్ పొందిన ఏకైక, నెం.1 ఆసుపత్రిగా అజర హాస్పిటల్స్ నిలవడం ఈ ప్రాంతానికి గర్వకారణం అని తెలిపారు. అజర హాస్పిటల్స్ ప్రత్యేకతలలో అ త్యాధునిక వైద్య పరికరాలు, సౌకర్యాలు అనుభవజ్ఞులైన వైద్యులు, నైపుణ్యం కలిగిన నర్సింగ్ సిబ్బంది 24/7 అత్యవసర సేవలు, కట్టుదిట్టమైన ఇన్ఫెక్షన్ కంట్రోల్ విధానాలు,పారదర్శకమైన, నైతిక వైద్య సేవలు రోగి కేంద్రిత సేవలు ఉన్నాయని అజర హాస్పిటల్స్ మ్యానేజింగ్ డైరెక్టర్ డాక్టర్ శివ సుబ్రహ్మణ్యం తెలిపారు. వరంగల్, హన్మకొండ, కాజీపేట ట్రై సిటీలో ఈ గుర్తింపు పొందిన ఏకైక ఆసుపత్రిగా నిలవడం మాకు ఎంతో ఆనందంగా ఉందని, మేము అందిస్తున్న ఉన్నతమైన, భద్రమైన వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరుకుంటున్నామన్నారు. అజర హాస్పిటల్స్ ఎల్లప్పుడూ నాణ్యమైన రోగి సేవలను అందించడంలో ముందుంటుంది మరియు భవిష్యత్తులో మరింత మెరుగైన సేవలను అందించడానికి కట్టుబడి ఉంటుందని" తెలిపారు.

## వామపక్ష పార్టీల రాష్ట్ర నేతలను కలిసి వినతిపత్రం




**ప్రజాపక్షం/ఖిలా వరంగల్ :** అజంజాహి మిల్లు కార్మికుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు 17వ తేదీన జిల్లా నాయకులు హైదరాబాద్ లోని రాష్ట్ర వామపక్ష పార్టీల నాయకులను కలిసి వినతి పత్రం సమర్పించినట్లు జిల్లా వామపక్ష పార్టీ నాయకులు బుధవారం ఎంసిపిఐయూ పార్టీ కార్యాలయంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ గ్రేటర్ వరంగల్ కమిటీ కార్యదర్శి రాచర్ల బాలరాజు అధ్యక్షతన జరిగిన సమావేశం అనంతరం తెలిపారు. అలాగే భవిష్యత్తు కార్యక్రమాన్ని కూడా చర్చించుకోవడం జరిగిందని వారు తెలిపారు. సుప్రీం కోర్టు తీర్పును అనుసరించి రిటైర్డ్ అయిన 318 మంది అజంజాహీ మిల్లు కార్మికులకు మిల్లు స్థలంలో ఇవ్వాల్సిన పట్టాలు ఇవ్వకుండా జాప్యం చేస్తూ కార్మికులకు ఇబ్బంది పెడుతున్నారని వారిచ్చిన వినతిపత్రంలో తెలిపారు. అలాగే మిల్లు కార్మికు కార్యాలయం నగరానికి చెందిన ఒక వ్యాపారి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకొని కూల్చివేశారని దీనిపై నగరంలోని వామపక్ష పార్టీలు ప్రజా సంఘాల నాయకులు మేధావులు ఆందోళన చేసి అడ్డుకున్నారని తిరిగి అదే స్థనంలో మిల్లు కార్మికులకు కార్యాలయం కట్టించాలని వారిచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నారు. రాష్ట్ర నాయకులను కలిసిన వారిలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ఐ భాష మియా, సిపిఎం జిల్లా నాయకులు సింగారపు బాబు, ఎంసిపిఐయూ జిల్లా సహాయ కార్యదర్శి నర్రా ప్రతాప్, సిపిఐఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఎలకంటి రాజేందర్, సిపిఐఎంఎల్ నాయకులు బైరబోయిన ఐలయ్య, మిల్లు కార్మికులు కూడా ఉన్నారన్నారు. ఈ సమావేశంలో ఎంసిపిఐయూ జిల్లా సహాయ కార్యదర్శి నర్రా ప్రతాప్, సిపిఐ జిల్లా నాయకులు గన్నారపు రమేష్, న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఎలకంటి రాజేందర్, గ్రేటర్ వరంగల్ కమిటీ కార్యదర్శి రాచర్ల బాలరాజు, నాయకులు రఘుసాల సుమన్, సిపిఐఎంఎల్ నాయకులు బైరబోయిన ఐలయ్య, సిపిఎం నుండి ఇనుముల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## ఇంగ్లీష్ ఫెయిర్‌తో పిల్లల్లో కమ్యూనికేషన్ స్కిల్స్




**ప్రజాపక్షం/నర్సంపేట :** పిల్లల్లో భాషా సామర్థ్యాల అభివృద్ధికి కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించడానికి ఇంగ్లీష్ ఫెయిర్ లాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని ప్రముఖ పిల్లల వైద్యులు డాక్టర్ అరుణ్ తెలిపారు. నర్సంపేట పట్టణంలోని విజ్డమ్ హైస్కూల్‌లో ఇంగ్లీస్ ఫెయిర్ కార్యక్రమాని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో కేవలం మార్కులే కాకుండా బాల్య దశ నుండే పిల్లలకు అన్ని భాషల పట్ల అవగాహన పెంచాలని, ముఖ్యంగా అంతర్జాతీయ భాష అయిన ఇంగ్లీషు ఉచ్చారణ పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని, దీనికోసం పాఠశాల స్థాయి నుండే పిల్లల్లో సామర్థ్యాల పెంపు కోసం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించుకోవడం ఆనందకరమని, తద్వారా పిల్లల్లో కమ్యూనికేషన్ స్కిల్స్ బలపడతాయన్నారు. పాఠశాల డైరెక్టర్ జావేద్ మాట్లాడుతూ పిల్లల్లో ఆంగ్ల భాషలో సామర్థ్యాల పెంపు కోసం తమ దినచర్యలో భాగంగా సెంటర్ ఫర్ ఫారిన్ అండ్ ఇంగ్లీష్ లాంగ్వేజెస్, ( సీఫెల్ ) హైదరాబాద్ వారి సౌజన్యంతో ప్రతిరోజు ఒక పీరియడ్ ను కేటాయించి వారికి శిక్షణను అందించడం, తద్వారా వారిలోని నైపుణ్యతను పరిశీలించడం కోసం ప్రతీ విద్యా సంవత్సరం ఇటువంటి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జహంగీర్, డైరెక్టర్ జావేద్, అకాడమిక్ ఇన్చార్జి నాజియా ఇక్బాల్, వైస్ ప్రిన్సిపాల్ ప్రకాష్, ప్రీ స్కూల్ ప్రిన్సిపాల్ ఫహీమ్ సుల్తానా, హారిక, వీరభద్రయ్య, సీఫెల్ ఇంచార్జిలు శ్రీజ, అమూల్య, స్పందన, ప్రణీత్, ప్రశాంత్ కుమార్, రాజేంద్ర ప్రసాద్, చెన్నస్వామి, అరుణ, గాయత్రి, దివ్యజ్యోతి, పృద్వి, రాజేష్, రియాజ్‌లతో పాటు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న ఫోన్ అందజేసిన వాజేడు ఎస్ఐ సతీష్



**ప్రజాపక్షం/వాజేడు :** నెల రోజుల కిందట పోగొట్టుకున్న ఫోన్ ను అత్యాధునిక టెక్నాలజీతో కనుక్కొని బుధవారం బాధితుడికి వాజేడు ఎస్సైజక్కుల సతీష్ అందజేశారు. వాజేడు మండలంలోని గుమ్మడిదొడ్డి గ్రా మానికి చెందిన రవీందర్ నెలరోజుల కింద ఏటూరు నాగారం నుండి గుమ్మడిదొడ్డి గ్రామానికి వస్తున్న తరుణం లో మార్గమధ్యంలో పడిపోవడంతో బాధితుడు వాజేడు పోలీస్ స్టేషన్లో దరఖాస్తు ఇ వ్వగా వాజేడు ఎస్సై స్పందించి వెంటనే సిఇఐఆర్ పోర్టల్ ద్వారా ఆపరేటర్ కనిపెట్టి బాధితుడికి అందజేయడంతో బాధితుడు ఆనందం వ్యక్తం చేశాడు. ఎవరైనా ఫోన్ పోగొట్టుకుంటే పోలీస్ స్టేషన్ సంప్రదిస్తే పోయిన ఫోను సీఈఐఆర్ పోర్టల్ ద్వారా కనిపెట్టవంచని ఎస్ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో గుమ్మడిదొడ్డి సర్పంచ్ భరత్ కు మార్, కానిస్టేబుల్ రమణ ఉన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన పదవ తరగతి హిందీ పరీక్ష

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** జిల్లా వ్యాప్తంగా పదవ తరగతి హిందీ పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి యం. రాజేందర్ తెలిపారు. డిఇఓ జిల్లా కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భూపాలపల్లి, మల్హర్ రావు మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తాడిచర్ల, కాటారం మండలం ఆదర్శ విద్యాలయము ట్రైబల్ వెల్ఫేర్ విద్యాలయము జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాటారం పాఠశాలలను సందర్శించారు. పరీక్ష నిర్వహణ, మౌలిక సదుపాయాల ఏర్పాట్ల పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ ఆదర్శ విద్యాలయం కాటారం పరీక్ష కేంద్రమును సందర్శించారు. జిల్లా పరిశీలకులు జనార్దన్ రావు, డిప్యూటీ డైరెక్టర్ స్కూల్ ఎడ్యుకేషన్ హైదరాబాద్ వారు భూపాలపల్లి జిల్లాలోని కాటారం మండలం మూడు పరీక్ష కేంద్రాలను మహాదేవపూర్ మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు, బాలికల రెండు పరీక్ష కేంద్రాలను సందర్శించారు. పరీక్ష కేంద్రాల నిర్వహణ తీరు పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. అన్ని పరీక్షా కేంద్రాలలో పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. 3544 మంది విద్యార్థులకు గాను 5గురు విద్యార్థులు హాజరు అయినట్లు వారు తెలిపారు. మాల్ ప్రాక్టీస్ నిరోధించుటకు రెండు ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు పర్యవేక్షించాయి.

## నవోదయ ప్రవేశ పరీక్ష ఫలితాలలో బాలాజీ టెక్నో స్కూల్ విద్యార్థుల జయకేతనం



**ప్రజాపక్షం/నర్సంపేట :** నర్సంపేట మండలం లక్నపల్లిలోని బాలాజీ టెక్నో స్కూల్, (సీబీఎస్ఈ) విద్యార్థులు 2026 27 విద్యా సంవత్సరానికి ఆరవ తరగతి ప్రవేశాల కొరకు నవోదయ విద్యాలయ సమితి విడుదల చేసిన ప్రవేశ పరీక్ష ఫలితాలలో 10 సీట్లను సాధించి ప్రథమ స్థానంలో నిలిచినట్లు బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఏ రాజేంద్ర ప్రసాద్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరవ తరగతి ప్రవేశానికి విద్యార్థులు శ్రేయాస్, విశ్వజిత్, యువన్, సాత్విక్, ఆరుషి, విజయ్ ,కార్తిక, అజిత్, తరీన, సాక్షిత రామ్ అర్హత సాధించినట్లు ఆయన తెలిపారు. విద్య మన భవిష్యత్తుకు చక్కని పునాది లాంటిదని, ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతుందని , ముందు ముందు ఇంకెన్నో విజయాలు పొందాలని మీరు చదువుకున్న విద్యాలయానికి, మీ తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలన్నారు. పాఠశాల ప్రధానాచార్యులు పి.రాజేంద్రప్రసాద్ విద్యార్థులకు స్వీటు పంచి పూల బొకేతో అభినందించారు. శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సురేందర్ రెడ్డి, రంజిత్ కుమార్, ప్రవళిక, స్రవంతి ఉపాధ్యాయుని ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జీవన్ జ్యోతి యోజన బీమా ఇన్సూరెన్స్ చెక్ అందజేత



**ప్రజాపక్షం/నల్లబెల్లి :** ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి యోజన భీమా కింద మరణించిన ఖాతాదారుని నామినికి ఇన్సూరెన్స్ చెక్ ను యూనియన్ బ్యాంక్ వరంగల్ జిల్లా డిప్యూటీ రీజినల్ మేనేజర్ శ్రీరామ్ బుధవారం అందజేశారు. మండలంలోనినాగరాజు పల్లి గ్రామానికి చెందిన కక్కెర్ల రాజు గత ఏడాది నవంబర్ లో అనారోగ్యంతో మరణించారు. మృతుడు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నల్లబెల్లి బ్రాంచ్ నందు ప్రధానమంత్రి జీవనజ్యోతి యోజన భీమా కింద సంవత్సరానికి రూ.436 ఇన్సూరెన్స్ చేసుకున్నందున మృతుని కుటుంబానికి రెండు లక్షల రూపాయలు చెక్కును సంబంధిత నామిని అగు కక్కెర్ల శంకర్ దేవి కి నల్లబెల్లి యూనియన్ బ్యాంక్ మేనేజర్ తేజావత్ నగేష్, సబ్ మేనేజర్ తేజావత్ వెంకటేశ్వర్లు చేతుల మీదుగా వరంగల్ జిల్లా డిప్యూటీ రీజినల్ మేనేజర్ శ్రీరామ్ చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో నవీన్ రెడ్డి, క్యాషియర్ రామకృష్ణ, బ్యాంకు మిత్ర అడ్డగట్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## గోకర్ణేశ్వర ఆలయంలో అన్నదానం

**ప్రజాపక్షం/రేగోడు :** రేగోడు మండల కేంద్రంలోని శ్రీగోకర్ణేశ్వర ఆలయం వద్ద బుధవారం అమావాస్య సందర్భంగా సిందోల్ నంద కుమార్ బ్రదర్స్ దాంపతుల ఆధ్వర్యంలో అన్నదాన పూజలు నిర్వహించి అభిషేకాలు భజనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూజారి మహేష్ స్వామి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## అబాకస్ పోటీల్లో డాన్ బాస్కో విద్యార్థుల ప్రతిభ

**ప్రజాపక్షం/మెదక్ :** విశ్వం ఎడ్యుటెక్ నిర్వహించిన జిల్లా స్థాయి అబాకస్ పోటీల్లో మెదక్ డాన్ బాస్కో విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చారు. విద్యార్థులను ప్రతిభవంతులుగా తీర్చి దిద్దిన టీచర్స్‌ను, విద్యార్థులను పాఠశాల యాజమాన్యం ప్రశంచిచారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ప్రమోద్ జాన్ మాట్లాడుతూ అబాకస్ నేర్చుకోవడం వలన విద్యార్థులు గణిత సమస్యల సాధనలో ముందుంటారని తెలపడం జరిగింది. ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులను మెడల్స్, ప్రశంసా పత్రాలు అందించి సత్కరించడం జరిగిందన్నారు. ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు.

## పకడ్బందీగా ఓటరు జాబితా సవరణ చేయాలి

### మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్

**ప్రజాపక్షం/మెదక్ :** మెదక్ జిల్లాలో పకడ్బందీగా ఓటరు జాబితా సవరణ చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అధికారులకు సూచించారు. బుధవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణలో ఎలాంటి పొరపాట్లు చోటు చేసుకోకుండా మ్యాపింగ్ ప్రక్రియను సమగ్రంగా నిర్వహించాలని అన్నారు. సూపర్వైజర్లు, ఏఈఆర్ఓలు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యటిస్తూ ప్రక్రియను పర్యవేక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ ఆర్డీఓ జయచంద్ర రెడ్డి, జిల్లాలోని తహసిల్దారులు, అధికారులు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## బ్రాహ్మణుల మనోభావాలను కించపర్చవద్దు

**ప్రజాపక్షం/పెద్ద శంకరంపేట:** బ్రాహ్మణుల మనోభావాలను కించపర్చే విధంగా వ్యవహరించవద్దని పెద్ద శంకరంపేట మండల బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు రాయలగారి కృష్ణశర్మ అన్నారు. బుధవారం స్థానిక శివాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ బ్రాహ్మణులపై చేసిన వాఖ్యలు అర్ధరహితమన్నారు. ఈ వాఖ్యలను బ్రాహ్మణ సంఘం ఖండిస్తుందన్నారు. ఎమ్మెల్యే సామెల్ బ్రాహ్మణులకు క్షమాపన చెప్పాలని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో అర్చక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుడి చంద్రశేఖరశర్మ, శర్మ, రాము, గిరిధర శర్మ, ప్రభాకర్ రావు తదితరులున్నారు.

# నర్మెట్టలో సిఎం పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్



**ప్రజాపక్షం/సిద్దిపేట :** సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట్ట అయిల్‌ఫామ్ ఫ్యాక్టరీ ఈనెల 22న సిఎం ప్రారంభం, ఈనెల 19ను గురువారం రాష్ట్ర మంత్రులచే రైతు మేళా ప్రారంభోత్సవం ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ హైమావతి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. బుధవారం సంబంధిత అధికారులతో కలసి అయిల్‌ఫామ్ ఫ్యాక్టరీని సందర్శించారు. అలాగే హెలిఫ్యాడ్ ఏర్పాటు, బహిరంగ సభ ఏర్పా టు, రైతుమేళా కోసం. సిద్ధం చేస్తున్న 150 స్టాళ్లను పరిశీలించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ హైమావతి మా ట్లాడుతూ 19వ తేదిన రాష్ట్ర మంత్రులు రైతుమేళా కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ, హార్టీకల్చర్. పశుసంవర్ధక శాఖ, మార్క్‌ఫెడ్, ఫిషరీస్, నాబార్డు, విజయడైరీ, బ్యాంకర్లు, సహాకార వివిధ వ్యవసాయ టెక్నాలజీ సంస్థల తదితర సంస్థల శాఖలకు సంబంధించి 150 స్టాళ్లను ఏర్పాటు చేయటం జరుగుతుందన్నారు. ఈ స్టాళ్లలో అయాశాఖల ద్వారా రైతులకు ఉపయోగకరమైన పరికరాల నమూనాలను , లైవ్ స్టాక్‌లను ఏర్పాటు చేయటం జరుగుతుందన్నారు. 19న ప్రారంభమై 22 తేదీవరకు కొనసాగనున్న ఆ రైతు మేళాలో ప్రతి రోజు 3వేల నుండి 5వేల మంది రైతులు సందర్శిస్తారన్నారు. అందుకు అవసరమగు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ అధికారి స్వరూప, ఉద్యానవన అధికారి సువర్ణ. పశుసంవర్ధక శాఖ అధికారి కొండల్‌రెడ్డి. డిఆర్‌డిఓ జైదేవ్‌ఆర్య, అయిల్‌ఫామ్ ప్యాక్టరీ మేనేజర్ శ్రీకాంత్, ఆర్ అండ్‌బి సమాచార పౌరసంబంధాల అధికారులు, రవికుమార్, భూపాల్, తిరుపతి నాయక్ ఇతర శాఖల అధికారులు, తదిరతలు పాల్గొన్నారు.

# బోరు మోటర్లు అందజేసిన కాంగ్రెస్ నాయకులు

**ప్రజాపక్షం/నిజాంపేట్:** మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో బుధవారం కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో 1 బోరు మోటార్‌ను అందజేయడం జరిగిందని వారు అన్నారు. అనంతరం మండల కేంద్రం లోని పెద్దమ్మ గుడి ఆలయ సమీపంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకుల సమావేశం ఏర్పాటు చేశారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అమర సేనా రెడ్డి మాట్లాడుతూ మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు, మైనంపల్లి హనుమంతరావుల సహకారంతో ఎంఎస్ఎస్ఓ సొంత నిధులతో మండలంలోని ప్రతి గ్రామానికి రెండు బోర్ మోటార్లను అందజేయడం జరుగుతుందని అన్నారు. ఏప్రిల్ నుండి ఏ గ్రామంలోనైతే నీటి కొరత ఉన్నదో అక్కడ బోరు కూడా వేసి ప్రజల దాహార్తి తీర్చడానికి ఎమ్మెల్యే సిద్ధంగా ఉన్నారన్నారు. మండలంలో కాంగ్రెస్ నాయకులం అందరము ఏకతాటిగా పార్టీ అభివృద్ధి కోసం భేదాభిప్రాయాలు లేకుండా కష్టపడి పని చేస్తామని



తెలుపడం జరిగిందన్నారు. నిజాంపేట మండలాన్ని ప్రత్యేక నిధులతో అభివృద్ధి చేయడానికి ఎమ్మెల్యే చొరవ చూపడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పి ఎస్ , రంగ రాజా కిషన్, సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు భాను ప్రకాష్ రెడ్డి, ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు సూర రాములు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రామచంద్రనాయక్, మండల మాజీ అధ్యక్షులు దేశెట్టి సిద్ధ రాములు, పట్టణ అధ్యక్షులు బాబు, వివిధ గ్రామాల సర్పంచులు ఉప సర్పంచ్లు పాల్గొన్నారు.

# హుస్నాబాద్ రికార్డులను బద్దలు కొట్టిన అంగడి వేలం

**ప్రజాపక్షం/హుస్నాబాద్ :** ఉత్తర తెలంగాణలోనే అత్యంత ప్రధాన్యత కలిగిన హుస్నాబాద్ పశువుల ఆంగడి( వార సంత) గతంలో లేని విధంగా ఈ ఏడాది 2026–2027 సంవత్సరానికి గాను 2 కోట్లకు వేలం పాట పాడిన ఐలేని రాజామహేందర్‌రెడ్డి ఆంగడి వేలం దక్కించుకుని ఆందరిని నోళ్లు మూయించి హుస్నాబాద్ ఆంగడి వేలం రికార్డును బద్దలు కోట్టారు. హుస్నాబాద్ వారసంత 2026 – 2027 ఆర్థిక సంవత్సరం గాను మున్సిపల్ కార్యాలయంలో పాలక వర్గం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి బుధవారం హుస్నాబాద్ ఆంగడి వేలం పాట నిర్వహించారు. 12 మంది ఒక్కోక్కరు 10వేల దిపాజిట్ చేసి వేలం పాటలో పాల్గోన్నారు. హోరా హోరిగా వేలం పాట సాగుతుండగా హుస్నాబాద్ పట్టణానికి చెందిన ఐలేని రాజామహేందర్ రెడ్డి ఆనే కంట్రాక్టర్ 2కోట్లకు పాట పాడి ఆందరి నోళ్లు మూయించి ఆంగడిని దక్కించుకుని గత 70 ఏళ్ల చరిత్రను బద్దలు కొట్టారు. హుస్నాబాద్ వారసంత 800 లతో ప్రారంబమై నేడు 2కోట్లకు మున్సిపల్ కు ఆదాయం తెచ్చే స్థాయికి ఎదిగి పట్టణ ఆభివృద్దికి మరింత బలం చేకుర్చింది. గత ఏడాది 92 వేల పై చిలుకు వేలం పోగా నేడు 2 కోట్లకు పెరగడంతో మున్సిపల్‌కు దండిగా ఆదాయం పెరిగె ఆవకాశం లభించింది.

**ఆదాయం ఉన్న వసతులు మాత్రం సున్న.**

హుస్నాబాద్ వార సంత ఉత్తర తెలంగాణలోనే ఆతి పెద్ద పశువుల ఆంగడిగా పేరుగాంచినప్పటికిని ఆంగడికి వసతులు మాత్రం కల్పించడంలో ఆధికార యంత్రాంగం పూర్తిగా విఫలం చెందిందని ఆరోపనలు ఉన్నాయి. గతంలో అనేక మార్లు. స్థానిక నాయకులు వసతులపై పాలకవర్గానికి ఆధికారులదృష్టి తీసుకుపోయిన ఆధికారుల తీరు మారలేదని ఆరోపనలు ఉన్నాయి, ముఖ్యంగా హుస్నాబాద్ ఆంగడికి కరీంనగర్ ఆదిలాబాద్, నిజామాబాద్, మంచిర్యాల, గోదావరిఖని, హైద్రాబాద్, సిద్ధిపేట, వరంగల్, జనగాం,ప్రాంతాలనుండి వ్యవసాయ పశువుల, పాడి ఆవులు, గేదలు వివాహదిశుభకార్యలములకు ను గొ ర్రెల కొనుగోళ్లకు వచ్చె వారి సంఖ్య ఎక్కువగా ఉంటుంది . ఇప్పటికైన నూతన పాలక వర్గం వసతులపై దృష్టి సారిం చి వసతులు కల్పించాలని ప్రజలు కొరుతున్నారు.

# రైతుల సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే



సునీత రెడ్డి

**ప్రజాపక్షం/నర్సాపూర్ :** నర్సాపూర్ నియోజకవర్గంలోని రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎమ్మెల్యే సునీత రెడ్డి బుధవారం అసెంబ్లీ లో ప్రస్తావించారు. ఘనాపూర్ ఆయకట్టు పరిధిలో ఉన్న పంటలు ప్రస్తుతం చివరి దశలో ఉండగా నీటి కొరత కారణంగా రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని. సింగూర్ ప్రాజెక్టు నుంచి ఘనాపూర్ ఆనకట్టకు సుమారు 0,3 టీఎంసీల నీటిని విడుదల చేస్తే లక్ష ఎకరాల్లో ఉన్న పంటలను కాపాడవచ్చు అని తెలిపారు. ఇరిగేషన్ మంత్రి ఎన్ ఉత్తంకుమార్ రెడ్డి తక్షణమే స్పందించి రైతుల పంట పొలాలను రక్షించేందుకు అవసరమైన నీటిని విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా వెల్దుర్తి నుంచి మెదక్ వరకు పిల్లి కొట్టాల మార్గం ద్వారా వెళ్లే రహదారి పనులను తక్షణమే ప్రారంభించాలని కోరారు. నర్సాపూర్ నుంచి మెదక్ వరకు ఉన్న రహదారిని ఫోర్ లైన్ రోడ్డుగా విస్తరించేందుకు వెంటనే అనుమతులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే సునీత రెడ్డి అసెంబ్లీలో ప్రస్తావించారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతికి ఆహ్వాన పత్రిక అందజేత

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో అంబేద్కర్ జయంతిని ఏప్రిల్ 14న ఘనంగా నిర్వహించడం జరుగుతుందని చల్మెడ అంబేద్కర్ వాదులు టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మెదక్ నియోజకవర్గ ఇన్చార్జి కాంటారెడ్డి తిరుపతిరెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేయడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని చల్మెడ గ్రామంలో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. అందుకు హాజరు కావాల్సిందిగా కోరుతున్నామన్నారు. సానుకూలంగా స్పందించిన అంబేద్కర్ జయంతికి వస్తానని మాట ఇవ్వడం జరిగిందన్నారు. చల్మెడ మాజీ ఎంపిటిసి బాల్రెడ్డి, నందిగామ మాజీ సర్పంచ్ సంగు స్వామి, వార్డు మెంబర్ రాజు, తుడుం నవీన్, తుడుం స్వామి, తుడుం భిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ పండుగ సందర్భంగా చీరలు పంపిణీ



**ప్రజాపక్షం/రేగోడు :** రేగోడు మండల కేంద్రంలోని ఆయా గ్రామాల ముస్లిం మహిళలకు బుధవారం రైతు వేదికలో రంజాన్ పండుగ సందర్భంగా ఉన్నతాధికారిల ఆదేశాల మేరకు చీరలు పంపిణీ చేశారు. సందర్భంగా రైకోడ్ పిసిసి నెంబర్ మున్నూరు కిషన్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రెడ్డి ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దిగంబరావ్ వట్టిపల్లి మార్కెట్ డైరెక్టర్ శ్రీధర్ గుప్తా, మాజీ కో ఆప్షన్ చోటిమియా, పెద్దతాడ సర్పంచ్ సంగ్యినాయక్, శివాజి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## కందకం తీసి కట్టడం ఎందుకు మరిచారు

**ప్రజాపక్షం/హుస్నాబాద్ :** హుస్నాబాద్ పట్టణ నడి బొడ్డున పోలీస్‌స్టేషన్ ముందు నుండి ఎల్లమ్మ దేవాలయం వెళ్లు దారిలో ఉన్న రోడ్డులో నీటి నిల్వ ఉంటుందని గత వారం రోజుల క్రింత నూతన కల్వర్టు కోసం తీసిన గుంత నేటికి వారం రోజులు ఆయిన ఎందుకు నిర్మాణం చేయడం లేదని వెంటనే నిర్మణం చేపట్టాలని బిఆర్ ఎస్ పార్టీ ఆధికారప్రతినిధి ఐలేని మల్లికార్జున్‌రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని పెండింగ్‌లో ఉన్న కల్వర్టు పనులను నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత వారం రోజుల నుండి రోడ్డులేక ప్రజలు నానాతంటాలు పడుతున్న గుత్తేదాలరులకు ఎందుకుసోయి లేదని ఆరోపించారు. ఆదే గుంతలో మురుగునీరు నిల్వ ఉండి దుర్వాస న కొడుతుండటంతో చుట్టు ఉన్న నివాసప్తులు ఇబ్బందులు పడుతున్న పాల వర్గానికి ఎందుకు కనిపించడంలేదని ప్రశ్నించారు. ఇదే దారిగుండ పట్టణానాకి రామవరం, గండిపెల్లి ,గౌరవెల్లి వెళ్లు బస్సులు నడుపలేక పోతున్నారని ఆన్నారు. ఆలాగే బాటసారులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నరని అన్నారు. ఇప్పటికైన వెంటనే కల్వర్టు పనుల పూర్తి చేసి బాటసారులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మెన్ సుద్దాల చంద్రయ్య, మాజీ కౌన్సిలరు హరీశ్, మేకల వికాస్, శ్రనివాస్‌లు పాల్లోన్నారు.

## విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

**ప్రజాపక్షం/దుగ్గొండి :** విద్యార్థులు ప్రాధమిక దశలో అభ్యసించిన విద్య జీవితంలో ఎంతగానో ఉపయోగపడుతుందని, భవిష్యత్ లో ఉన్నత స్థాయికి ఎదగాలని లిటిల్ ఫ్లవర్ హూస్కూల్ కరస్పాండెంట్ గట్టికొప్పుల విజేందర్ అన్నారు. మండలంలోని రేఖంపల్లి లిటిల్ ఫ్లవర్ హైస్కూల్‌లో బుధవారం స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో కరస్పాండెంట్ గట్టికొప్పుల విజేందర్ మాట్లాడుతూ విద్యార్థులు విషయ పరిజ్ఞానం పెంపొందించుకొని పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. విద్యార్ధులే ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు బోధిస్తున్న తీరు చూడముచ్చటేసింది. విద్యార్థుల్లో ప్రిన్సిపాల్ గా బూరగని నేహా, ఉపాధ్యాయులుగా ముదురుకోల ప్రణయ్, మైత్రి, తరుణి, సంకీర్తన అభిలాష్, రాంచరణ్ లు వ్యవహారించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం రాధిక, సుప్రజ, చైతన్య, సుధాకర్, విష్ణు, జీవన్, కృష్ణ తదితరులు ఉన్నారు.

# బైరాన్‌పల్లి చరిత్రను భవిష్యత్‌తరాలకు అందించాలి

### తెలంగాణ ఉద్యమ కారులకు ఉద్యమ స్ఫూర్తి బైరాన్‌పల్లి చరిత్ర

### బైరాన్‌పల్లి, కూటిగల్, లింగాపూర్ లాంటి పోరాటాల ఖిల్లాలను, స్మృతి చిహ్నాలను ప్రభుత్వం అభివృద్ధి చేయాలి

### జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి


ఫైల్ ఫోటో

**ప్రజాపక్షం/మద్దూరు/ధూళ్మిట్ట :** తెలంగాణ అంటేనే పోరాటం. తెలంగాణ అంటేనే ఒక దిక్కారస్వరం.. చైతన్యం... ఆత్మగౌరవం, తెలంగాణ అంటేనే నేనరు గల్ల గడ్డ. అలాంటి తెలంగాణ గడ్డకు, ''తెలంగాణ ఉధ్యమ కారులకు ఉధ్యమస్ఫూర్తి వీర బైరాన్‌పల్లి చరిత్ర'' ఇలాంటి చారిత్రాత్మక బైరాన్‌పల్లి చరిత్రను భవిష్యత్ తరాలకు అందించాలని, అనేక మంది చొరవ చూపినా అభివృద్ధికి మాత్రం నొచుకోలేదు. మరోసారి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి చూపిస్తూ సిద్దిపేట జిల్లా ధూళ్మిట్ట మండలంలోని బైరాన్పల్లి గ్రామంలో అమరులైన సమరయోధుల కోసం, వారి కుటుంబాల కోసం స్థానిక చరిత్రను భవిష్యత్ తరాలకు అందించాలని తనవంతు కృషి చేస్తానన్న మాట ప్రకారం బుధవారం తెలంగాణ పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుకు ఇక్కడి ప్రాంతంను పర్యాటక ప్రాంతంగా ప్రకటించాలని, బైరాన్‌పల్లి గ్రామాన్ని ''వీరబైరాన్‌పల్లి'' గా నామ కరణం చేయాలని కోరుతు స్థానిక జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి వినతిపత్రం అందించారు. అదేవిధంగా ధూళ్మిట్ట మండలంలోని బైరాన్‌పల్లి, కూటిగల్, లింగాపూర్ గ్రామాలను చారిత్రక ప్రాముఖ్యతగల ప్రదేశాలుగా అధికారికంగా ప్రకటించాలని మంత్రిని కోరినట్లు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి తెలిపారు. తెలంగాణ ఉద్యమకారులకు పోరాట స్ఫూర్తి బైరాన్‌పల్లి నెత్తుటి చరిత్ర అని, నిజాం నిరకుశత్వం ధన, మాన, ప్రాణ దోపిడీలను ఎదురించి 118 మంది ప్రాణాలొడ్డిన బైరాన్‌పల్లి పోరాట చరిత్రను భారతదేశ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగ్గ గొప్ప చరిత్ర. అలాంటి చరిత్రను భవిష్యత్ తరాలకు తెలియ జేసేలా పాఠ్యపుస్తకాలలో చేర్చాలని, ఈ ప్రాంతంలో అమరులైన కుటుంబాలకు, ప్రాణాలతో బయటపడిన వారికి తగిన గౌరవం ఇస్తూ ఆర్థిక సాయం అందించాలని ఎమ్మెల్యే పల్లా ఈ ప్రాంతానికి అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించి, పర్యాటకంగా అభివృద్ధి చేస్తే చరిత్రకు గుర్తింపుతో పాటుగా స్థానికులకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అభిప్రాయపడ్డారు. గత సంవంత్సరం సెప్టెంబర్ నెల 12వ తేదిన జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి మంత్రి పొన్నం ప్రభకర్ గౌడ్, స్థానిక ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిలు ధూళ్మిట్ట మండలం బైరాన్‌పల్లిలో పర్యటించినప్పుడు వారు బైరాన్‌పల్లి గ్రామ నెత్తుటి చరిత్రలో అమరులైన వీరులకు అమరవీరుల స్థూపం, అమరుల బలిదానం చేసిన బురుజు వద్ద అమరులకు నీవాళులు అర్పించారు. అప్పుడు వారు మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో మాట్లాడి బైరాన్‌పల్లిలో అమరవీరుల స్మారక నిర్మాణానికి కృషిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమ బిడ్డగా తాను ఉద్యమంలో నడవడానికి బైరాన్‌పల్లిలాంటి పోరాటాల ఉద్యమ స్ఫూర్తి అన్నారు. అణచివేతను అడ్డుకున్న బైరాన్‌పల్లి, కూటిగల్, లింగాపూర్, ధూళ్మిట్ట ప్రాంతాల చరిత్రను, ఈ పోరాటాన్ని దేశంలో నలు దిక్కుల చాటే విధంగా, భవిష్యత్ తరాలకు తెలియజేయడానికి, ఉద్యమ స్ఫూర్తిని అందించడానికి విద్యార్థుల పాఠ్యపుస్తకాలలోకి చేర్చాలని, అందుకు తనవంతు కృషిని చేస్తామని తెలిపారు. తన వంతుగా బురుజు, అమరుల స్థూపం అభివృద్ధికి 10 లక్షల రూపాయలను తన ఎంపి నిధుల నుండి అందిస్తానని ఎంపి చామల కిరణ్‌కుమార్ రెడ్డి గతంలోనే తెలిపారు. ఇలా ప్రభుత్వం, ప్రతిపక్ష్యం రెండు ఈ ప్రాంతంపై శ్రద్ద చూపడంతో ఈ సారి ఈ ప్రాంత అభివృద్ధి తథ్యం అని మండల ప్రజలు నమ్ముతున్నారు.

## స్వయం పాలన దినోత్సవం



**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** మండల పరిధిలోని నక్కవానిగూడెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులుగా, అధికారులుగా మారి సందడి చేశారు. పాఠశాలలో నిర్వహించిన స్వయం పరిపాలన దినోత్సవం విద్యార్థుల ఉత్సాహం మధ్య ఘనంగా జరిగింది. డీఈవోగా చంద్రశేఖర్, హెచ్‌ఎంగా మనుశ్రీ, ఉపాధ్యాయులుగా త్రివేణి, శ్రీవరుణ్, రాకేష్, అంగన్వాడి టీచర్లుగా నిహారిక, ధనుశ్రీ తమ విధులను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం వెంకటేష్, అంగన్వాడి టీచర్ నాగమణి, సీఆర్పీ సుధాకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు .

## అమావాస్య భోజనాలు



**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** ప్రతి నెలా ఆర్యవైశ్య సంఘం ఆద్వర్యంలో అమావాస్య రోజు సుమారుగా 500 మందికి అన్నదాన ప్రసాద వితరణ జరుగుతుందని ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు అంచూరి యుగేందర్, ఇమ్మడి అశోక్, గందె సోమన్న, బోనగిరి శ్రవణ్‌కుమార్, దాంశెట్టి రామయ్య, పాలకుర్తి రాజయ్య, బజ్జూరి చలమయ్య, గందె మురళి, దాంశెట్టి ప్రసాద్, మహిళా ప్రతినిధులు, అంచూరి కమల, ఇమ్మడి మాధవి, తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ జిల్లా ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు

### మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి

### జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్





**ప్రజాపక్షం/మెదక్ :** తెలుగు సంవత్సరాది ఉగాది శ్రీ పరాభవ నామ సంవత్సరం పర్వదినం సందర్భంగా మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్, మాజీ డిప్యూటీ స్పీకర్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు పద్మా దేవేందర్ రెడ్డి జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉగాది అనేది తెలుగు ప్రజల ఆత్మీయత, సంప్రదాయాలకు ప్రతీకంగా నిలిచే మహత్తర పండుగ అని పేర్కొన్నారు. ఈ పర్వదినం ప్రతి ఇంటికి కొత్త ఆశలు, ఆనందాలు తీసుకువస్తుందని అన్నారు. ఉగాది పచ్చడి లాగా జీవితంలో తీపి, చేదు, పులుపు, ఉప్పు అన్నీ సమానంగా స్వీకరించాలనే సందేశాన్ని ఈ పండుగ ఇస్తుందని తెలిపారు. కొత్త సంవత్సరమైన శ్రీ పరాభవ నామ సంవత్సరంలో ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు నిండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, ఐశ్వర్యాలతో సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు. మెదక్ జిల్లా ప్రజలంతా ఉగాది పండుగను కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా జరుపుకోవాలని, ఈ కొత్త సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితంలో విజయాలు, ఆభివృద్ధి, శ్రేయస్సు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు.

# శ్రీలక్ష్మి నృసింహుని విమాన రథోత్సవం

### హరిద్రా నదిలో భక్తుల పుణ్యస్నానాలు

### భక్తి పారవశ్యంలో నాచగిరి పురవీధులు



**ప్రజాపక్షం / గజ్వేల్ :** ప్రసిద్ధ నాచగిరి శ్రీ లక్ష్మీ నృసింహ క్షేత్ర వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం స్వామి వారి విమాన రథోత్సవం నేత్రపర్వంగా జరిగింది. ఆలయ కమిటీ చైర్మన్ పల్లెర్ల రవీందర్ గుప్త, కార్య నిర్వహణ అధికారి బెల్లంకొండ రంగాచారి ఆధ్వర్యంలో మంగళవారం అర్ధరాత్రి దాటాక వేద పండితుల మంత్రోశ్చరణలు, భక్తజనుల హర్షద్వానాల మధ్య రథప్రతిష్ట నిర్వహించి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దిన విమానరథంపై సతీసమేతులైన శ్రీ లక్ష్మీ నృసింహస్వామి వారిని అధిష్టింపజేశారు. బుధవారం తెల్లవారుజాము వరకు భక్తుల దర్శనార్థం ఉంచగా, అశేష సంఖ్యలో తరలివచ్చిన భక్తులు హరిద్రా నదిలో పుణ్యస్నానాలు ఆచరించి స్వామివారిని దర్శించుకుని పునీతులయ్యారు. ఈ క్రమంలో నాచగిరి, శ్వేత గిరి కొండలు స్వామివారి నామస్మరణతో మార్మోగగా, భక్తుల భజనలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, మహిళల కోలాటాలు, పోతరాజులు, శివసత్తుల విన్యాసాలు, కళాకారుల నృత్యాలు భక్తులను కనువిందు చేశాయి. ఈ క్రమంలో నాచగిరి పురవీధుల్లో విశేష సంఖ్యలో తరలివచ్చిన భక్తుల కోలాహలం మధ్య అత్యంత వైభవంగా శ్రీ స్వామివారిని ఊరేగించి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సిబ్బంది తీర్థప్రసాదాలతో పాటు మహా ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి, రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్లు విజయ మోహన్, శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీలు నిమ్మ రంగారెడ్డి, మాజీ జెడ్పిటిసి బాలు యాదవ్, కాంగ్రెస్ సర్పంచుల ఫోరం అధ్యక్షులు వెంకటేష్, స్థానిక సర్పంచ్ సారిక యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా నిధులు విడుదల చేయాలి



**ప్రజాపక్షం/జఫర్‌గడ్ :** రైతు భరోసా నిధులు ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు రాపర్తి సోమయ్య డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో జరిగిన తెలంగాణ రైతు సంఘం సమావేశంలో సోమయ్య మాట్లాడుతూ రైతులకు అండగా ఉండాల్సిన ప్రభుత్వం రైతు భరోసా నిధులను విడుదల చేయడంలో తీవ్ర ఆలస్యం చేయడం అనేది రైతులపై ప్రత్యక్ష ద్రోహమని విమర్శించారు. రైతు భరోసా నిధులు వెంటనే రైతుల ఖాతాలలో జమ చేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా రైతులను సమీకరించి భారీ స్థాయి ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు యాకయ్య, దూడయ్య, ఐలయ్య, ప్రభాకర్, వేణు, లింగమూర్తి, ప్రభాకర్, రాజయ్య, రైతులు పాల్గొన్నారు.

## వీరయ్యకు నివాళులు



**ప్రజాపక్షం/పాలకుర్తి:** మండలంలోని బొమ్మెర గ్రామానికి చెందిన ప్రముఖ సాయుధ పోరాట యోధుడు, పేదల పక్షపాతి కామ్రేడ్ కర్రె వీరయ్య (95) ఇటీవల మృతిచెందడంతో పాలకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు రాపాక సత్యనారాయణ వారి నివాసానికి చేరుకుని వీరయ్య భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. నివాళులు అర్పించిన వారిలో వార్డు సభ్యులు శిరీష, శ్రీను, అశోక్, నాయకులు వెంకటచారి, ఐలయ్య, సోమసత్యం, రామచంద్ర, యాదగిరి, తదితరులున్నారు.

## మెరుగైన వైద్యం అందించాలి

### కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**ప్రజాపక్షం/దేవరుప్పుల:** ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. బుధవారం మండల కేంద్ర పరిధిలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ నేపథ్యంలో ఔషదాల నిల్వలు, వైద్యులు, నర్సుల హాజరు రిజిస్టర్, రికార్డుల నిర్వహణ వంటి అంశాలను పరిశీలించారు.ఈ క్రమంలో రోగులకు సమయానికి మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆసుపత్రి పరిసరాలలో పరిశుభ్రత పాటించాలని, తాగు నీరు, ఇతర ప్రాథమిక సౌకర్యాలను, అవసరమైన అన్ని మందులు నిల్వలో ఉండేలా చూడాలన్నారు. వారి వెంట అధికారులు, సిబ్బంది ఉన్నారు.

## పిచ్చికుక్కల దాడిలో 4 గొర్రెలు మృతి

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** పిచ్చికుక్కల దాడిలో 4 గొర్రెలు మృత్యువాత పడగా, సుమారు 25 గొర్రెలకు గాయాలైన సంఘటన మండల కేంద్రంలో బుధవారం చోటు చేసుకుంది. మండల కేంద్రానికి చెందిన రాసాల బిక్షపతి తన గొర్రెలను పశువుల షెడ్డులో కట్టేసి వెళ్లగా అర్ధరాత్రి ఎవరు లేని సమయంలో పిచ్చికుక్కలు గొర్రెల మందపై వేర్వేరుగా తీవ్రంగా దాడులతో విధ్వంసం సృష్టించాయి. దీంతో 4 గొర్రెలు మృత్యువాత పడగా, మరో 4 గొర్రెల పరిస్థితి విషమంగా ఉందని, ఇంకా 20 గొర్రెలకు గాయాలయ్యాయి. దాదాపు రూ.4లక్షల వరకు నష్టపోయానని బాధితుడు బిక్షపతి తెలిపారు. తమకు కుక్కల బెడద నుంచి గొర్రెలను రక్షించాలని బాధితులు తమ గోడును వెల్లబోసుకుంటున్నారు.